VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డునెం A 193

విశాలాంధ్ర

సంపుటి 7 * విజయవాడ బుధవారం ఆషాఢం 11-1880 [జూలై 2-1958] * సంచిక 102

ఘనా ప్రధాని భారతదేశ సందర్శన

ఆక్రా, జూలై 1

ఘనా ప్రధాని డాక్టర్ నుక్రుమా డిసెంబరులో భారతదేశం వెళ్తున్నానని నేడిక్కడ పత్రికా గోష్ఠిలో తెలిపారు.

ఆల్జీరియాకు డిగోల్ పయనం

పారిస్, జూలై 1

ఫ్రెంచి ప్రధాని జనరల్ డిగోల్ ఈ నేల ఆల్జీరియాకు విమానంలో బయలుదేరారు. ఆయన అక్కడ మరాడురోజులుంటారు.

టీచర్ల సంఘ హక్కులపై ఆంక్ష హైకోర్టు తీర్పుకు విరుద్ధం

ఆంధ్ర శాసనసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి ఖండన

తెలంగాణా ప్రాంతీయ కమిటీ నిబంధనలు

సవరణచేసే అధికారం శాసనసభకు లేదని స్పీకరు రూలింగ్

హైదరాబాద్, జూన్ 30

తెలంగాణా ప్రాంతీయ కమిటీ నియమాలను, నిబంధనలను సవరణచేసే అధికారం శాసనసభకు లేదని స్పీకరు శ్రీ కాళేశ్వరరావుగారు నేడు రూలింగ్ యిచ్చారు.

తెలంగాణా ప్రాంతీయ కమిటీ నియమాలను, నిబంధనలను రాష్ట్రపతి జారీచేశారు. వీటిని శాసనసభ గొత్తనిబంధనావళిలో పొందుపరుచుకూ చేసిన ప్రతిపాదనను నేడు శాసనసభ అంగీకరించింది.

నేడు ఆంధ్ర శాసనసభ తెలంగాణా ప్రాంతీయ కమిటీకి సంబంధించిన నిబంధనలపై చర్చప్రారంభం కాగానే పి. డి. ఎఫ్-కమ్యూనిస్టుపక్ష సభ్యుడు శ్రీ కె. యల్ నరసింహారావుగారు ప్రాంతీయకమిటీఅధ్యక్షుడు, ఉపాధ్యక్షుల ఎన్నిక నిబంధనకు ఒక సవరణ ప్రతిపాదించారు.

ఈ ప్రాంతీయ కమిటీ నిబంధనలు రాష్ట్రపతి జారీచేసినవి కనుక ఈ నిబంధనలకు సభవారి సవరణ ఆమోదించవచ్చునో లేదో ముందు తేల్చవలసివుందన్నారు.

ఈ నిబంధనలకు సవరణలుప్రతిపాదించే హక్కు తనకున్నదని శ్రీ నరసింహారావుగారు తమ వాదనలో తెలియజేశారు. రాజ్యాంగచట్టం క్రింద తన నిబంధనలను తానే తయారు చేసుకొనే హక్కు శాసనసభకుందన్నారు. అందుచే రాష్ట్రపతి ఈ సభమీద కొన్ని నిబంధనలను తీసుకొనివచ్చి ప్రయోగించే అధికారం ఉందా లేదా అనేది అసలు సమస్య అన్నారు. ఇటువంటి అధికారం ఉంటే అది రాజ్యాంగ చట్టానికి విరుద్ధమైన అధికారమన్నారు.

స్వతంత్రసభ్యుడు శ్రీ కావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ, ఈ సభకు తన నిబంధనావళిని, కార్యకలాపాల విధానాన్ని నిర్ణయించుకొనే హక్కు దానికే స్వతహాగా ఉందన్నారు. రాష్ట్రపతి జారీచేసిన ప్రాంతీయకమిటీ నిబంధనలు ఈనిధ్ధ పరిపరచవలసి రావడాన్ని బట్టే ఈ నిబంధనలను సవరించే హక్కు కూడా సభకున్నట్లు రుజువు అవుతోందన్నారు.

ఆర్థికశాఖ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మాట్లాడుతూ ఈ వ్యాఖ్య సరియైనది కాదన్నారు. ఇదే సరియైనదైతే అసలు ఈ ప్రాంతీయ కమిటీయే అవసరంలేదని శాసనసభ తీర్మానించవచ్చునా అని అడిగారు. శాసనసభకు ప్రాంతీయ కమిటీని తీసివేసే అధికారం లేదన్నారు.

అంతట స్పీకరు తమ రూలింగ్ యిస్తూ తెలంగాణా ప్రాంతీయ కమిటీ నిబంధనలను శాసనసభ సవరించరాదని ప్రకటించారు.

ప్ర. సో. పార్టీ లక్ష్యం

శ్రీ గోరే వివరణ

పాట్నా, జూన్ 30

దేశంలో కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ సంస్థను నిర్మించడమే తమ పార్టీ తన లక్ష్యంగా పెట్టుకొన్నదని ప్ర. సో. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. జి. గోరే నేడొక పత్రికా గోష్ఠిలో తెలిపారు. గత మాసంలో పూనాలో సమావేశమైన ప్ర. సో. పార్టీ తీసుకున్న నిర్ణయాలనూ, నిన్నటి వరకు జరిగిన బీహార్ ప్ర. సో. పార్టీ సమావేశంలో ఆమోదించిన కార్యాచరణ ప్రణాళికనూ వివరించేందుకేనని ఈ పత్రికా గోష్ఠి జరిపారు.

శ్రీ అశోక్ మెహతా కూడా ఈ పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ దేశంలో ఆర్థిక సంక్షోభం తీవ్రమవుతున్నదనీ, దీనినుండి బయటపడాలంటే దేశమంతా దీక్షతో కృషి చేయాలనీ అన్నారు.

మాక్మిలన్-డిగోల్ ఏకీభావం

పారిస్‌లో ఉభయులప్రకటన

పారిస్, జూన్ 30

"స్వేచ్ఛాప్రపంచం" రక్షణ అవసరాల విషయమై తమకు పూర్తి అంగీకారం కుదిరిందని ఫ్రెంచి ప్రధాని డిగోల్, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌లు నేడొక ప్రకటనచేశారు.

డిగోల్‌తో సంభాషణలకై మాక్మిలన్ నిన్న పారిస్ వచ్చారు. నిన్నరాత్రి, ఈవేళా వారు రెండు పార్టు సమావేశమై సంభాషణలు సాగించారు. ఈ సంభాషణల అనంతరం ఈ ప్రకటన వెలువడింది.

యుగోస్లావియాకు రష్యా రుణం: సోవియట్ వివరణ

మాస్కో, జూలై 1

యుగోస్లావియాకు సోవియట్ ఇస్తానన్న అప్పులను కొంతకాలంపాటు వాయిదా వేయాలని ఇటీవల తాను చేసిన ప్రతిపాదనను గురించి యుగోస్లావియా చేస్తున్న ప్రచారం అసత్యమని తెలుపుతూ, సోవియట్ ప్రభుత్వం యుగోస్లావియా ప్రభుత్వానికి నేడొక లేఖ పంపింది.

ఈ విషయమై యుగోస్లావియా పత్రికలు సాగిస్తున్న దుష్ప్రచారం దృష్ట్యా, ఈ అప్పులను గురించి ఉభయ ప్రభుత్వాల మధ్య సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలను, సోవియట్ ప్రభుత్వం నేడు పత్రికాప్రచురణకు విడుదల చేసింది.

సోవియట్ ప్రభుత్వం ఈ అప్పులను వాయిదా వేయడానికి సిద్ధాంతి విభేదాలే కారణమని యుగోస్లావియావారు నిందారోపణ చేసిన విషయం పాఠకులకు విదితమే.

యుగోస్లావియాకు సోవియట్ పంపిన లేఖల సారాంశం ఇది:

1956 జనవరి 12వ తేదీన, ఆగస్టు మొదటి తేదీన సోవియట్, యుగోస్లా

(మిగతా 4వ పేజీలో)

ఉపాధ్యాయ సంఘాలపట్ల ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరిస్తున్నదని విమర్శ

హైదరాబాద్, జూన్ 30

అధికారులఅనుమతి లేకుండా ఉపాధ్యాయులు తమవృత్తి సంఘంలో చేరకూడదంటూ ఉత్తర్వు జారీచేసి, తద్వారా మద్రాసు హైకోర్టు తీర్పునుఆంధ్రప్రభుత్వం ఉల్లంఘించిందనీ ఇది కోర్టుధిక్కరణ నేరానికి ఒడిగట్టటమేనాగలదనీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు నేడు శాసనసభలో ఆరోపించారు.

ఉపాధ్యాయుల సంఘహక్కులపై ఆంక్ష విధించే ఈ ఉత్తర్వును రద్దుచేయవలసిందని గత సమావేశంలో ప్రవేశపెట్టబడిన అనధికార తీర్మానంపై నేడు చర్చ జరిగింది.

శ్రీ కాళా వెంకట్రావుగారువిద్యాశాఖ మంత్రి తరఫున మాట్లాడుతూ ఈ ఉత్తర్వును సమర్థించారు. విద్యా కేంద్రాలలో సైతం క్రేడ్ యూనియన్‌లు నిర్మించ సమకడితే విద్యాబోధనపై దృష్టి తగ్గి దానికి భంగం కల్గుతుందని అన్నారు. హక్కుల, రక్షణకోసం సంఘాలు ఏర్పచుకోవడం అజాంఛనీయమని మంత్రి అన్నారు. ప్రాథమికోపాధ్యాయులు తమ సంఘంలో సభ్యులుగా చేరేముందు ప్రభుత్వ అనుమతి ఉండాలని అంటే దానిఅర్థం అనుమతి యివ్వవచ్చునని అర్థం ఎక్కడా అందులో లేదన్నారు. అందుచేత ఇందుప్రాథమిక హక్కులకుభంగకరమైన విషయం ఏమీలేదన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు తమ ప్రసంగంలో ఉపాధ్యాయ సంఘాలు సమ్మెలే కార్యక్రమంగా పెట్టుకుంటే విద్యాబోధనకు భంగం కల్గేమాట వాస్తవమేనని, అయితే ఉపాధ్యాయ సంఘం ఏర్పరచుకోవడమనేది సమ్మెచేయటంగాదని స్పష్టం చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారులు కూడా ఉపాధ్యాయ సంఘాల నిర్మాణానికి ప్రతిబంధకంగా వాదనలు చెబుతూ వచ్చారనీ, అయితే హైకోర్టు తీర్పు వీరివాదనలన్నింటినీ ఉత్తరపక్షం చేసిందని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు అన్నారు. 1950 లో మద్రాసు హైకోర్టు ఈ విషయంలోని యిచ్చిన తీర్పులో భాగాలు సభ్యులందరికీ సవిస్తరంగా చదివి వినిపించారు. హైకోర్టు తీర్పు ఫలితంగా ఉపాధ్యాయులు ప్రభుత్వ అనుమతి పొందనక్కరలేకుండానే తమ సంఘంలో చేరవచ్చునని అడాటు ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీచేసిందన్నారు. ఆ ఉత్తర్వును ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు తారుమారు చేయవలసి వచ్చిందనీ, హైకోర్టుతీర్పునుఎందుకు ఉల్లంఘించవలసి వచ్చిందనీ, మరొక కొత్త ఉత్తర్వు ఎందుకు జారీ చేయవలసి వచ్చిందనీ శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ప్రశ్నించారు. ఇది కోర్టు ధిక్కరణ నేరంక్రిందకు వస్తుందా రాదా అని అడిగారు.

'ఉపాధ్యాయ సంఘ కార్యకలాపాల్లో పాల్గొన్నందుకు, ఉపాధ్యాయ సంఘాల్లో చేరనందుకు మీపై ఎందుకు చర్యతీసుకోలేదు' అని అనేకమంది ఉపాధ్యాయులకు జారీచేసిన నోటీసుల గురించి శ్రీ పిల్లలమర్రి సోదాహరణంగా తెలియజేశారు. ఉపాధ్యాయ సంఘ కార్యకలాపాలు నిషిద్ధకరమని ఈ కార్యకలాపాలు ఉపాధ్యాయుల దృష్టిని అన్యథా మరలించుతాయని ప్రభుత్వం భావించితే తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు అక్కడి ఉపాధ్యాయులకు ఫలానా సంఘంలో చేరండని ఉపాధ్యాయ సంఘంలో చేరకపోతే ఎందుకు అడగకూడదని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ప్రశ్నించారు.

ఇంకా ఇలా అన్నారు:

"దీనినిబట్టి ఉపాధ్యాయులు ఫెడరేషన్ అంటే ప్రభుత్వానికి కిట్టదని తేటతెల్లమవుతోంది. ప్రభుత్వం అభిమానించి ప్రోత్సహించే సంఘంలో మాత్రమే ఉపాధ్యాయులు చేరాలని ప్రభుత్వం ఆశించుతోంది. ఆవిధంగా ఉపాధ్యాయుల మధ్య బేధాన్ని తగ్గించేయాలని ప్రభుత్వం శాసించుతోంది.

కృష్ణాజిల్లా స్కూల్స్ ఇన్‌స్పెక్టరు ఇన్‌స్పెక్టరు మచిలీపట్నంలోని ఒక ఉపాధ్యాయునికి జారీచేసిన విచిత్రమైన ప్రశ్నావళి గురించి చెబుతూ ఈ ప్రశ్నావళిలో మీ రాజకీయ పార్టీ దేనికి సేవచేస్తుందో మీ వ్యక్తిగత అభిప్రాయాలు చెప్పవలసిందనా అడిగారు. నీవు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడవా? అని అడిగారని శ్రీ పిల్లలమర్రి తెలియజేశారు.

ఈ స్కూల్స్ ఇన్‌స్పెక్టరు "కాంగ్రెస్‌లో సభ్యుడవా అని ఆ ఉపాధ్యాయుని ఎందుకు అడగలేదు? ఎన్నికలలో ప్రచారం చేయవలసిందని పత్తిడిచేస్తే కాంగ్రెస్ తరఫున ప్రచారం చేశావా? అని ఎందుకు అడగలేదు" అని శ్రీ పిల్లలమర్రి ప్రశ్నించారు.

భారతదేశానికి రెండు కోట్ల డాలర్లు అప్పు

ఒరిస్సా గనులు, విశాఖ నౌకాశ్రయం అభివృద్ధికని అమెరికాలో అధికార ప్రకటన

వాషింగ్టన్, జూన్ 30

ఒరిస్సాలోని ఇనుపగనులను అభివృద్ధిచేయడానికీ, ఆ మడి ఇనుమును ఎగుమతిచేయడానికై విశాఖ నౌకాశ్రయాన్ని అభివృద్ధి చేయడానికీ భారతదేశానికి రెండుకోట్ల డాలర్లు అప్పు ఇస్తున్నామని అమెరికా విదేశాంగశాఖ నేడొక ప్రకటన చేసింది. ఇనుపగనుల నుండి విశాఖ నౌకాశ్రయానికి రైలు మార్గాలను నిర్మించడం కూడా ఈ ప్రాజెక్టులో ఒక అంశం. ఇందుకు కావలసిన విదేశీ మారకం కూడా ఈ అప్పులవల్ల భారత ప్రభుత్వానికి లభించగలదని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

"ఈ ప్రాజెక్టుకు కావలసిన విదేశీ మారకాన్ని అందజేసేందుకు అమెరికా అంగీకరించడం మాత్రమే కాదు; జపానుకూడా అవసరమయిన సాధన సామగ్రిని సప్లయి చేసేందుకు ఒప్పుకుంది. జపాను సప్లయిచేయగల పరికరాల విలువ ఎనభైలక్షల డాలర్లవరకు ఉంటుంది" అని ఈ ప్రకటనలో తెలిపారు.

అమెరికా అప్పునుగురించిన ఒడంబడికపై ఉభయప్రభుత్వాల ప్రతినిధులు నేడు వాషింగ్టన్‌లో సంతకాలు చేశారు. ఈ అప్పును నూటికి మూడున్నర వడ్డీతో, పద్దెనిమిదేళ్లలో రూపాయల్లోగాని, డాలర్లలోగాని తీర్చుకోవచ్చు

కేరళ విద్యుచ్ఛక్తిశాఖ పనివారికి హెచ్చు జీతాలు

సిఫారసుచేస్తూ వేతనాలకమిటీ నివేదిక

తిరువనంతపురం, జూన్ 30

'ప్రభుత్వ వేతనాల కమిటీ సిఫారసులను విద్యుచ్ఛక్తి బోర్డు గనుక అంగీకరిస్తే కేరళ రాష్ట్రంలోని దాదాపు 7500 మంది విద్యుచ్ఛక్తి శాఖ కార్మికుల వేతనాల స్కేళ్లు పెరుగుతాయి' అని వేతనాల కమిటీ అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకరనారాయణ అయ్యర్ నేడు తెలియజేశారు.

ఈ వేతనాల కమిటీని ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల స్కేళ్ళ పరిశీలనకుగాను వెనుకటి ప్రభుత్వం నియమించింది. ఆ తరువాత విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగుల వేతనాలస్కేళ్ళను గురించి కూడాపరిశీలించవలసిందిగా కమ్యూనిస్టు ప్రభుత్వం ఆదేశించింది. అందుపై వేతనాల కమిటీ పరిశీలన జరిపి 111 పేజీల నివేదికను విద్యుచ్ఛక్తి బోర్డుకు సమర్పించింది.

విద్యుచ్ఛక్తి బోర్డుక్రింద ఉన్న ఉద్యోగులకు పరిశోధన ఎలవెన్సు, ప్రాజెక్టు ఎలవెన్సు, ఆపరేషన్ ఎలవెన్సు, ఎక్స్ట్రా ఆపరేషన్ ఎలవెన్సు మొదలైన 11 రకాల ఎలవెన్సులు ప్రస్తుతం ఉన్నాయనీ, శ్రీ శంకరనారాయణ అయ్యర్ తెలియజేశారు. ఈ ఎలవెన్సులను సరిదిద్ది సహేతుకమైన ప్రాతిపదికపై నిర్ణయించామని అన్నారు. ప్రయాణం ఎలవెన్సు, బదిలీ ఎలవెన్సు, టెక్నికల్ ఎలవెన్సు మొదలైనవికూడా యివ్వాలన్న కోర్కెలను వేతనాల కమిటీ పరిశీలించి వాటిపైకూడా సముచితమైన సిఫారసులను చేసిందని అన్నారు. యిండ్లఅద్దె ఎలవెన్సు, మెడికల్ ఎలవెన్సు, ప్రయాణం ఎలవెన్సుల విషయంలో సహేతుకమైన మార్పులు చేయబడినాయని తెలిపారు. భీమా సౌకర్యం, విద్యా సౌకర్యం, తదితర అనేక సౌకర్యాలను కూడా కమిటీ సిఫారసు చేసిందన్నారు.

వేతనాల కమిటీకి యీ సందర్భంలో 48 నివేదిక అందినదనీ, 275 ఇంటర్వ్యూలు జరిపామనీ శ్రీ శంకరనారాయణ తెలిపారు.

ప్రస్తుతం కేరళలోని విద్యుచ్ఛక్తి శాఖ కార్మికులకూ, ఉద్యోగులకూ యిచ్చే వేతనాల, ఎలవెన్సుల మొత్తం రు. 76 లక్షలు. తమకమిటీ సిఫారసుల వలన యీ మొత్తం సముచితంగా హెచ్చించబడిందని తెలిపారు.

చైనాలో మొట్టమొదటి అణుశక్తి ఉత్పత్తి కేంద్రం

పనిచేయ నారంభించిందని వెల్లడి

పెకింగ్, జూన్ 30

చైనాలోని మొట్టమొదటి అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రం జూన్ 18వ తేదీ నుండి పనిచేయ నారంభించిందనీ దీనిలోని యంత్రసామగ్రిని సోవియట్ సప్లయిచేసి, అమర్చింది.

చైనా అణు విజ్ఞానశాస్త్ర పరిశోధక సంస్థ సభ్యుడు జెన్ టామంగ్ ఈ విషయాన్ని నేడు ఎనిమిదేళ్ల క్రింది యువక ప్రభుత్వోద్యోగులు పొద్దాన్న సభలో తెలిపారు. ఈ కేంద్రం చాల జయప్రదంగా పనిచేస్తున్నదన్నారు. ఇదొక్కటేగాక మరొకటి కూడా తమ దేశంలోనే నిర్మించబడుతున్నదనీ తెలుపలేదు.

చైనాలో తొలి అణు విద్యుదుత్పత్తి కేంద్రాన్ని నిర్మిస్తున్నారనీ, ఇది ఇరవైతొమ్మిదులక్షల కిలోవాట్లు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలదనీ చైనా విజ్ఞానశాస్త్ర పరిషత్తువారు నిరుడు వెల్లడి చేశారు.

రష్యా నిర్ణయానికి బ్రిటన్ హర్షం

లండన్, జూన్ 30

అణ్వస్త్ర పరీక్షల విషయమై జెనీవాలో ప్రారంభం కానున్న సాంకేతిక నిపుణుల సమావేశంలో తాము కూడా పాల్గొంటామని సోవియట్ ప్రతినిధివర్గం నిర్ణయించినందుకు బ్రిటిష్ ప్రభుత్వం తమహర్షం తెలియజేసింది.

అమెరికాలో అలాస్కా విలీనం

వాషింగ్టన్, జూన్ 30

అలాస్కాను అమెరికాలో ఒక రాష్ట్రంగా కలిపివేస్తూ అమెరికా సెనేటు (ఎగువశాసనసభ) నేడు తీర్మానాన్ని ఆమోదించింది. అలాస్కా అమెరికాలో 49వ రాష్ట్రి అవుతుంది.

బి. ఎ. ఎస్ ప్రొడక్షన్స్

చెంచులక్ష్మి 13వ వారం

విరోధించి విష్ణుని మరువలేడు.....
హిరణ్యకశిపుడు.
భక్తితో గోవిందుని మరువలేడు.....
ప్రహ్లాదుడు.

దర్శకుడు, నిర్మాత. బి.ఎ.సుబ్బారావు.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన ఆషాఢమాసం
బహుళ పాడ్యమి ఉ॥ 10 – 16
పూర్వాషాఢ ఉ॥ 7 – 19

విశాలాంధ్ర

బుధవారం 2-7-58
శకమాన ఆషాఢం 11-1880

ఆంధ్ర భాష

పరిపాలన, విద్యా బోధన మన మాతృభాషలోనే జరిపించుకోవాలనేది ఆంధ్రరాష్ట్రం కోసమూ, విశాలాంధ్రకోసమూ మనం ఆందోళన జరపడంలో ఒక ముఖ్యమైన ఉద్దేశం.

ఆంధ్ర రాష్ట్రం వచ్చి నాలుగు సంవత్సరాల తొమ్మిది మాసాలయింది. విశాలాంధ్ర ఏర్పడి సంవత్సరం ఎనిమిది మాసాలయింది.

అయినా, నేటిదనుక, తెలుగు భాషలో పరిపాలనకూ, విద్యా బోధనకూ తెలుగు దేశం నోచుకోకపోవటం లజ్జాకరం.

మనసుంటే మార్గం లేక పోలేదు. ఆంధ్ర ప్రభుత్వం తలుచుకొంటే ఇది సునాయాసంగానే అయ్యేది. ఇందుకు కావలసిన సన్నాహాలు కూడా సులభంగానే చేసుకొనే పని.

కాని మన ఆంధ్రమంత్రులు "సంకుచితమైన ఆంధ్రత్వా"నికి అతీతులుగా వుండాలనుకొన్నారో, లేక సర్వభాషలు పట్టా సమర్పించ ప్రదర్శించాలనుకొన్నారో తెలియదుగాని, ఆంధ్రభాషను రాజభాషగా చేసే విషయంలో ఇంతవరకు ఊలుకూ పలుకూ లేదు.

పైగా, శాసనసభ నిబంధనావళిని రూపొందించడానికి ఏర్పర్చిన ఉపసంఘం శాసన సభ వ్యవహారాలన్నీ తెలుగులోనే జరగాలని సూచిస్తే, ఆంధ్రమంత్రివర్గం దాన్ని కాదని, "అధికారభాషయైన ఇంగ్లీషులోనే వ్యవహారం జరగాలనీ, ఇంగ్లీషురాని వాళ్ళు స్పీకరు అనుమతితో ఇతర భాషలో మాట్లాడవచ్చునని" సవరణ ప్రతిపాదించడం, నెగ్గించడం ఆంధ్రు లందరికీ బాధాకరమైన విషయం.

ఏమిటి యీ సవరణయొక్క అర్థం? పరాయిభాష అయిన ఇంగ్లీషులోనేమో మహారాజులాగా మాట్లాడ వచ్చునట. మాతృభాష అయిన తెలుగులో మాట్లాడాలంటే మాత్రం అధ్యక్షుపద్ద అనుమతి తీసుకోవాలట.

ఇంతకంటే అపసవ్యమైన, అసమంజసమైన, అవమానకరమైన విషయం ఆంధ్ర జాతికి ఇంకొకటి ఉండగలదా?

రాజ్యాంగ రీత్యా నూ, ఇతరత్రానూ ఇందుకు ఎలాంటి చిక్కులు లేవు ఒకవేళ ఉన్నా, వాటి నన్నిటినీ ఈపాటికే అధిగమించి బాటను సరిచేసి వుంచవలసిన బాధ్యత ఆంధ్ర మంత్రివర్గానిది.

ఆ పని ఇన్నాళ్ళ నుంచీ ఎందుకు చేయలేదో, ఇప్పుడీ దుర్గతి ఎందుకు తెచ్చిపెట్టవలసి వచ్చిందో ఆంధ్ర మంత్రివర్గం జవాబు చెప్పుకోవాలి

మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో మాతృభాషను రాజభాషగా చేసుకొన్నారే! కళాశాలల్లోకూడ తమిళంలోనే విద్యాబోధన చేయిస్తున్నారే!

వ్యాఖ్యలు-విమర్శలు

విజయవాడ యస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కాలేజీ నిన్నటి నుండి ప్రభుత్వ నిర్వహణలోకి వచ్చింది. ఇది హర్షించదగిన విషయం. కాని ఇన్హ్లతిలోనూ వెంటనే కాపు కాస్తున్నారు. అలాగే స్వాధీనం చేసుకోగానే సరిపోదు. ఆ కాలేజీని గురించి చేయవలసినపని చాలావున్నది.

కొన్ని పాఠ్యాంశాలలో ఈ కాలేజీలో బోధన జరుగుతుందనిప్రతీతి. విద్యార్థులను అడుపులోపెట్టే విషయంలోగూడా గతంకంటె నిరుడు కొంచెం మెరుగంటారు.

అయితే మొత్తంగా చూస్తే, పరీక్షా ఫలితాలను బట్టిగాని, క్రమశిక్షణను బట్టిగాని, పరిపాలనా వ్యవహారాలరీత్యాగాని యీ కాలేజీకి మంచిపేరు లేదు. యోగ్యులైన విద్యార్థులన్నా అదుపు సక్రమంగా లేకపోతే మంచి ఫలితాలూ వుండవు. కనీ సాహ్రూట్టు విశ్వనాథ వంటి వారు వుంటేనే చాలు కాలేజీలో అనిపిస్తుంది ఖచ్చితంగా వారికి. కాని క్లాసురూమ్ విద్యాబోధకంటే ఎక్కువగా వారి పాండిత్య ప్రకర్షను ప్రదర్శన చేయడం తో విద్యార్థులు ఉక్కిరి బిక్కిరైనట్లు గూడా వినికిడి. ఇప్పుడు వారు కౌన్సిల్ సభ్యత్వ స్థానం అలంకరించడంతో బహుశా కొంత విముక్తి విద్యార్థులకు కలగవచ్చు. మానసికంగానూ, శారీరకంగానూ, ఆస్తులు, వ్యాపారం మొదలుగాగల వ్యవహారరీత్యా ఉపాధ్యాయధర్మాన్ని నెరవేర్చలేనివారూ కూడ ఇక్కడ బోధనా స్థానాలలో వున్నారు. అలాంటివన్నీ చక్కబడతాయనే ఆశతోనే ప్రభుత్వ యాజమాన్యాన్ని ప్రజలు హర్షిస్తున్నారు.

పోతే విద్యార్థుల శిక్షణ విషయంలోకూడ కొన్ని పద్ధతు లేర్పడాలని తెలిసిదండ్రులు, పిల్లలూ ఆశిస్తున్నారు. ఆడపిల్లలకు ప్రత్యేక హైస్కూళ్లు కొన్నిఉన్నా కాలేజీలు అందుబాటులో లేవు. విజయవాడలో నున్న మరొక కాలేజీలో ఆడపిల్లలకు స్థానమే లేదు. అవకాశం ఉన్నదల్లా యీఒక్క కాలేజీలోనే. ఇక్కడ అల్లరిమూక జాస్తి అనే భయం తలిదండ్రులను వెంటాడుతూన్నదికొన్ని సంవత్సరాలుగా.

శిక్షణ తరంగానే విద్యార్థులకు బైట ప్రపంచానికి సంబంధం వుండగూడదనీ, విద్యార్థి వుద్యమాల ద్వారా శిక్షణ సడలిపోతుందనీ దురభిప్రాయాలు ప్రచారంలో వున్నాయి. బాహ్యప్రపంచం విషయమూ, బాధ్యతలూ తెలుసుకోటానికి వీలిచ్చే స్వేచ్ఛావాతావరణమే విద్యార్థులు తరుచూ మెక్కడో, బాధ్యతేమిటో తెలుసుకోడానికి అవకాశం కలిగిస్తుంది విద్యార్థి వుద్యమాలకు బాధ్యతగల స్థానమిచ్చి ప్రోత్సహిస్తేనే శత్రుబుద్ధుల చర్యలను తోటి విద్యార్థులు తీవ్రంగా విశదీంచి అదుపులో పెట్టకలుగుతారు. అప్పుడే చదువుమీద ధ్యాస, సమాజమంటే గౌరవమూ కలిగి యువతీ యువకులు రాణింపుకు వస్తారు. అధ్యాపకులు, విద్యార్థులు తమ విద్యుక్తధర్మాలను నెరవేర్చేందుకు యీ జమాన్యం నలభై ఏళ్ళుపాటు భాషారాష్ట్రం కోసం ఆందోళనచేసిన ఆంధ్ర జాతికి ప్రాతినిధ్యం వహించే మంత్రివర్గం, వారిని చూచైనా నేర్చుకోవద్దా!

శాసనసభలో యీ సవరణను నెగ్గించుకొన్నామన్న సంతృప్తితో ఆంధ్ర మంత్రివర్గం లేనిపోని ప్రతిష్ఠకోసం పిసగులాడక, ఆత్మగౌరవంతోనూ. ఆంధ్రాభిమానంతోనూ తెలుగు భాషను రాజభాషగాచేస్తూ శాసనం తెస్తుందనీ, కళాశాలస్థాయిలో కూడా విద్యాబోధనకు తెలుగును ఉపయోగించేలా చూస్తుందనీ ఆశిస్తున్నాం.

ఈ విషయంలో ప్రభుత్వ కర్తవ్యాన్ని గుర్తించజేస్తూ సమయోచితంగా హెచ్చరించిన శాసనసభాధ్యక్షులు శ్రీ శాస్త్రీశ్వరరావుగారిని అభినందిస్తున్నాం.

మార్చిడి కలగకుండవచ్చు. ప్రభుత్వ యాజమాన్యం ఆశాభంగం కలిగించనని ఆశిస్తాం.

* * *

ప్రాదేశిక నాయకుల ప్రసంగాలను సి. పి. డి. ల ద్వారా తెప్పించుకునే పద్ధతికి స్వస్తి చెప్పామని కేరళ న్యాయశాఖ మంత్రి శ్రీ కృష్ణయ్యర్ వెల్లడించారు. కేరళలో కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని "ఎలాగైనా పడగొడదామని "విముక్తి యుద్ధాలను" ప్రకటిస్తున్న కాంగ్రెసు నాయకుల్లో ఒకరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ పానంపల్లి గోవిందమీనన్. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోలీసులను, పైన్యాన్ని రెచ్చగొడుతూ ఆయన ఉపన్యసించినట్లు పత్రికల్లోవార్తలు. తానలాగెప్పలేదని ఆయన తర్వాత ప్రకటించారు. కేరళ ప్రభుత్వం ఆ మాటను మన్నించి వూరుకున్నది. ఈ సందర్భంలోనే సి. ఐ. డి. రిపోర్టులపై ఆధారపడలేదని చెల్లడిస్తూ ప్రతిపక్షాలయెడ హుందాతనం ప్రదర్శించింది. ప్రజాస్వామికంలోనే "నమ్మకంలేని" కమ్యూనిస్టుల పనులవి!

నున కాంగ్రెసు నాయకు లలా గాదు. ప్రజాస్వామికంపై అచంచల విశ్వాసం గలవారు కనుక బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సి. ఐ. డి. రిపోర్టు పద్ధతిని చెక్కుచెదరకుండా కాపాడుతున్నారు. ఈ విషయాన్ని మొన్ననే వెల్లడించారు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రి శ్రీ పట్టాభిరామారావు. ఈ బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగిస్తున్నది ప్రతిపక్షాలమీదగూడా కాదు. "బ్రతికలేక బడిపంతులు ఉద్యోగం" చేసుకుంటున్న వారిమీద.

"విద్రోహచర్య"ల్లో పాల్గొన్నందుకు కొందరు ఉపాధ్యాయులకు ఉద్యోగాలివ్వ నిరాకరిస్తున్నారట మంత్రిశేఖరులు. ఎక్కడినుంచి వచ్చినాయి యీరిపోర్టులు? సి. ఐ. డి. చిత్రగుప్తుల చిశాలనుండి, వారు విద్రోహ చర్యలకు పూనుకున్నట్లు ఏ న్యాయస్థానం నిర్ణయించింది? యమధర్మరాజుల స్థాన మలంకరించిన మంత్రిశేఖరులేదా?

మహామంత్రుల వంటి వారే అనుయాయుల అనుచిత సలహాలకు, పలుకుబడులకూ నిత్యమూ గురవుకూడాదంటూ ఇక సి. ఐ. డి. ల సంగతి చెప్పాలా? ఎన్ని దుస్సలహాలు, ద్వేషాలు, అవినీతి పద్ధతులు అయినా వారిపై పనిచేయవచ్చు.

అటువంటి ఒక్క రిపోర్టుతో ఒకరి భవిష్యత్తు ఎగిరిపోవలసిందేనా? ఏ విద్యా శాఖామాత్యులకు సన్నిహితులైనవారో ఎన్నికల్లో పోటీ చేస్తూంటే, ఆయన్ను భుజానవేసుకొని విద్యాధికారి బయలుదేరితే, కాదన్న ఉపాధ్యాయుడిపై కమ్యూనిస్టనో, విద్రోహచర్యలతో సంబంధం వున్నవాడనో ఆయన రిమార్కు వ్రాస్తే అంతటితో ఆ ఉపాధ్యాయుడి భవిష్యత్తు అంతం కావలసిందేనా?

అసలు యీ "విద్రోహ చర్యల" మూలం ఏమిటి? కేంద్ర ప్రభుత్వం విద్రోహ చర్యలతో సంబంధంవున్నవారికి ఉద్యోగాలివ్వవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు వెనుక సర్క్యులర్ యిచ్చింది. విద్రోహచర్యలు ఎవరివి అంటే కమ్యూనిస్టు పార్టీ వి అని కాంగ్రెసు ప్రభుత్వాలు వ్యాఖ్యానించాయి. దానితో కమ్యూనిస్టులతో సంబంధమున్నవారందరూ, చట్టాలైన వారందరూ విద్రోహులైపోయారు. పట్టాభిరామారావుగారి పరిభాషలో "క్రూరకృత్యాలు" చేసినవారై పోయారు.

1949-50 రోజుల్లో క్రూరంగా అధికారం వుచ్చుకున్న కాంగ్రెసు, అహంకారంతో ఏ ప్రతిపక్షాన్నీ సహించేస్థితిలో లేకుండా నిరంకుశరూపం దాల్చింది. ఉన్న చట్టాల్ని సహితం అడ్డగోలుగా చేసి, సి. ఐ. డి. రిపోర్టులపై ఆధారపడి, ఎవర్నిబడితే వారిని పట్టుకుని విచ్చలవిడిగా కాల్చివేసింది. హోరాహోరీ పోరాటంలో వారు చచ్చినట్లు కట్టుకథలల్లి ఆ "అహింసకు" అబద్ధాలను తోడుచేసింది. ఆ ఆటవిక పాలనను చేత వైనట్లు ఎదిరించిన కమ్యూనిస్టుపార్టీ, కుంట్రుల పరిభాషలో విద్రోహపార్టీ అయింది.

తత్ఫలితంగా అడచిపోయాయి. కమ్యూనిస్టుపార్టీ యిప్పుడు చట్టసమ్మతమైన పార్టీ. ప్రజల తీర్పు ప్రకారం అది ప్రధానమైన ప్రతిపక్షం. కేరళలో పొలకట్టం. కాంగ్రెసు వారి పరిభాషలో విద్రోహులైనవాడు, అందుకు నాయకత్వం వహించినవారు నేడు పార్లమెంటులో ఎనెంల్లీలో స్థానికసంస్థల్లో ఎన్నికై వున్నారు. మంత్రిపదవుల్లోనూ వున్నారు. వీరికి చట్టాలో స్నేహితులో, అనుయాయులో అయినందుకు సామాన్యాన్ని శిక్షించడం కంటె అశక్తత్వం మరొకటుండబోదు.

"విద్రోహ" చర్యలనేవీ లేని కాలంలో "విద్రోహ చర్య"ల్లో పాల్గొన్నందుకు ఉద్యోగా లివ్వ లేదనడం ఒక తప్పు. చట్టసమ్మతమైన కమ్యూనిస్టు పార్టీకి "విద్రోహ" చర్యలను అంటగట్టి చూడటం మరొక తప్పు. ఫలానా వారు ఫలానా నేరం చేశారని ఏ న్యాయస్థానం తీర్పు చెప్పకుండా ఎవరికైనా ముద్రవేయడం మరింతతప్పు. అందుకు సి. ఐ. డి. ల రిపోర్టుల మీదే ఆధారపడటం అన్నిటికంటె మించినతప్పు.

జీవితాలు కడవడమే దుర్భరంగా వున్నరోజులివి. "పాడిన బాటనే పొడుతూ" కొందరి పొట్టగొట్టడం ఘోరాపచారం. ఆంధ్ర ప్రభుత్వం యీ విషయాన్ని ఇంకెప్పుడు గుర్తించేటట్లు?

నైవిలి లిగ్నైట్ ప్రాజెక్టు పని

మరురుగా సాగుతున్నట్టు కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

మధురై, జూన్ 30

నైవేలీలోని లిగ్నైట్ (ఎర్రబొగ్గు) ప్రాజెక్టుపని మరురుగా సాగుతున్నదనీ, ముఖ్యంగా పండిట్ నెహ్రూ ఇక్కడకువచ్చి చూచివెళ్ళినతర్వాత పని సంతృప్తికరంగానే ఉన్నదని పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ తంగమణి గత వారంలో ప్రాజెక్టు పనిచూసి తెలియజేశారు.

1954 లో తాను చూసినప్పటికి ఇప్పటికి నిర్మాణంలో ఎంతోమార్పు కనుపడుతూందనీ ఇప్పుడిది ఒక గొప్ప పారిశ్రామికకేంద్రంవలె యారైందని అన్నారు.

ప్రాజెక్టు నిర్మాణంకోసం ఈ ప్రాంతంలోని గ్రామాల్లో యిళ్ళను ఖాళీచేయించుతున్నప్పుడు తగినంత నష్టపరిహారం యివ్వడంలేదని ఫిర్యాదులు వచ్చాయనీ అన్నారు. ప్రాజెక్టు ప్రాంతంలోని పోరంబోకు భూములలో గుడిసెలువేసుకొని చిన్న చిన్న దుకాణాలు పెట్టుకొన్నవారిని ఇప్పుడప్పుడే వెళ్ళగొట్టడం తగదనికూడా శ్రీ తంగమణి అన్నారు.

రోడ్డు రవాణా పరిశ్రమను వృద్ధి చేయటానికి ప్రభుత్వం ఒక సంస్థను ఏర్పాటు చేస్తుందని కేంద్ర మంత్రి పాటిల్ ప్రకటించారు.

అంటు జాడ్యాలకు 6 నెలల్లో 4 వేలమంది ఆహుతి

ఆంధ్ర శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

('విశాలాంధ్ర' విలేఖరి)

హైదరాబాద్, జూన్ 30

అక్టోబరు 1957 మార్చి 1958 వరకు 2,260 మంది కలరాతోను, 1849 మంది మశూచికంతోనూ రాష్ట్రంలో మరణించారని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసనసభా ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు. అదే కాలపరిమితిలో కలరా వ్యాధి 4939 మందికి సోకిందనీ, మశూచికం 8213 మందికి సోకిందని మంత్రి తెలియజేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నాగిరెడ్డి అడిగిన మరొక ప్రశ్నకుజవాబు ఇస్తూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలోను, రాష్ట్రంలో యితర చోట్ల అంటువ్యాధులు వ్యాపించకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకోబడినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

గాలికుంటు వ్యాధి నివారణ

కర్నూలు, చిత్తూరు, అనంతపురం, గుంటూరు, నెల్లూరుజిల్లాల్లో పశువులకు తగిలే 'గాలి' లేక గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం నిమిత్తం 1958-59 సంవత్సరానికి ఒక లక్ష రూపాయలను మంజూరు చేశామని వ్యవసాయశాఖామంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ పి. వెంకటసుబ్బయ్య (కాంగ్రెసు) అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. అనుబంధప్రశ్నకు సమాధానమిస్తూ తెలంగాణా జిల్లాలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇదే మొత్తాన్ని మంజూరు చేశామన్నారు.

సహకార వ్యవసాయ సంఘాలు

వచ్చే మూడుయేళ్లలో ఆంధ్ర జిల్లాల్లో 14, తెలంగాణాజిల్లాల్లో 35 సహకార వ్యవసాయ సంఘాలను నెలకొల్పుటకు ప్రభుత్వం నిశ్చయించిందని సహకారశాఖ మంత్రి శ్రీ మెట్టాదినవాజ్ జంగ్ శ్రీ ఎస్. కాశిరెడ్డి (కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు సమాధానం యిచ్చారు. అనుబంధ ప్రశ్నకు సమాధానం యిస్తూ సహకార వ్యవసాయంపథకం క్రింద ఏరీతులయినా అందులోచేరితే ఆస్తిమీద హక్కు వదలుకోవలసిన అవసరం లేదని మంత్రి అన్నారు. 1958-59 ఆంధ్రలో నాలుగు, తెలంగాణాలో తొమ్మిదిసహకార సంఘాలను నెలకొల్పదలచామన్నారు.

శ్రీకాకుళం నీటిసరఫరా పథకం

శ్రీకాకుళం పట్టణంలో నీటిసరఫరా పథకానికి రు 11 లక్షల 50 వేలు వ్యయం అవుతుందనీ, ఈ పథకాన్ని అప్పుడే అమలుజేస్తున్నారనీ ప్రణాళిక మంత్రి శ్రీ వి. రాజు స్థానికస్వపరిపాలన మంత్రి తరపున సమాధానం యిచ్చారు.

మద్యనిషేధ నేరాలు, జరిమానాలు

మద్యనిషేధ నేరం చేసిన 5740 మందినుండి 1 లక్ష 20 వేల రూపాయలు అనంతపురం జిల్లాలో జరిమానాగా వసూలు చేశామని హోంశాఖామంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డిగారు శ్రీ ఎస్. నారాయణప్ప (కాం.) అడిగిన ప్రశ్నకు సమాధానం యిచ్చారు. 7965 కేసులు పెట్టగా, అందులో 7811 కేసులలో శిక్షలు విధించబడినవని అన్నారు అనుబంధ ప్రశ్నకు సమాధానం యిస్తూ మద్యనిషేధ శాఖను పోలీసు శాఖలో విలీనం చేసిన అనంతరం ఈ నేరాలు తగ్గిపోతున్నాయని అన్నారు.

సమాజ వికాస కేంద్రాల ప్రాంతాల్లో పరిశ్రమాభివృద్ధి

సమాజ వికాస కేంద్రాలున్న 47 ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధికు అవసరాలను పరిశీలించడానికి చర్యలు తీసుకొన్నామని శ్రీ ఎస్. బాగిరెడ్డి (కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు ప్రణాళిక మంత్రి శ్రీ వి. రాజు సమాధానం యిచ్చారు.

జాతీయ రహదారులు

జాతీయ రహదారుల నిర్మాణ పథకంక్రింద రాష్ట్రంలో 17 పథకాలను అమలుజేయడానికి 1957-58 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 60 లక్షల రూపాయలను మంజూరు చేసిందని రహదారులశాఖా మంత్రి శ్రీ ఎమ్. నరసింగరావు తెలియజేశారు

పోచంపల్లి హరిజన సాగుదార్లకు రక్షణ

పోచంపల్లిలో హరిజనులు సాగు చేసుకుంటున్న భూమి నుండి వారిని బేదఖల్ చేసి ఒక పెద్ద భూస్వామి అక్కడ ఒక చెరువును లవ్వడానికి సమాయత్తం చేస్తున్నాడనీ, అందుచేత తగు రక్షణ యివ్వాలని కోరుతూ తనకు మహజరు అందిందనీ, ఆ విషయంలో తగు చర్య తీసుకొంటామనీ రెవెన్యూ శాఖా మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ అడిగిన ప్రశ్నకు సమాధానం యిచ్చారు.

ఇరిగేషన్ సలహా సంఘాలు

ప్రతి జిల్లాలోను ఇరిగేషన్ సలహాసంఘాలు సక్రమంగా పని చేస్తున్నాయనీ, కొన్నిజిల్లాల్లో ఇంతవరకు ఉన్న ఇరిగేషన్ కమిటీల స్థానే ఇటువంటి ఇరిగేషన్ సలహా సంఘాలను నెలకొల్పుతున్నామనీ ఇరిగేషన్ శాఖామంత్రి నేడు శాసనసభలో ఒక ప్రకటనచేశారు. ప్రతిపక్షానికి ఈ కమిటీలలో స్థానం యిస్తున్నారా అని అడిగిన ప్రశ్నకు మంత్రి "సాధ్యమైనంతవరకు క్రింది నుండి వచ్చిన సూచనలను బట్టి చూస్తాము" అన్నారు.

హరిజన హాస్టళ్లు

హరిజన హాస్టళ్ళకు ప్రభుత్వం యిస్తున్నడబ్బు దుర్వినియోగ పరచబడుతున్నదనీ, ఈహాస్టళ్ల పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉంటున్నాయనీ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. గున్నయ్యగారు ఒక అనుబంధప్రశ్న సందర్భంలో చేసిన ఆరోపణకు విద్యాశాఖామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు సమాధానంయిస్తూ, సభవారు సిఫారసుచేస్తే హరిజన హాస్టళ్ళ నన్నింటినీ ప్రభుత్వమే తీసుకొని నడిపిస్తుందని మంత్రి అన్నారు.

కాకినాడలో మెడికల్ కాలేజీ

ముఖ్యమంత్రి-వ్యవస్థాపకుల సంప్రతింపులు

హైదరాబాద్, జూన్ 30

మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు కల్నల్ డి. ఎస్. రాజు ఎం. పి., కాకినాడ మెడికల్ కాలేజీ డైరెక్టరు, డాక్టరు ఎమ్. వి. కృష్ణరావుగార్లు ఈ సంవత్సరం కాకినాడలో స్థాపించతలపెట్టిన మెడికల్ కాలేజీ గురించి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డితో సంప్రదించడానికి నేడిక్కడకు వచ్చారు.

ఈ కాలేజీ స్థాపన నిమిత్తం ఇంతవరకు 16 లక్షల 50 వేలు వసూలైంది. విశేషానుభవం అర్హతలుగల అధ్యాపకులుకూడా లభ్యమయ్యారు. ఆంధ్రయూనివర్సిటీ పరిశీలకులుగా పాట్నా యూనివర్సిటీ మాజీవైస్ ఛాన్సలర్ శ్రీ డాక్టర్ బి. నారాయణగారు కాకినాడవచ్చి పరిశీలన జరిపివెళ్ళారు. కాలేజీస్థాపనకు వారు అనుకూల్యం వెల్లడించినట్లు తెలుస్తోంది. కాలేజీస్థాపనకుగాను కాకినాడలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న 400 పడకలను హెచ్చించేనూ త్రానికి ఒప్పుకోవాలి. ఆస్పత్రిలో అవసరమైన పరికరాలన్నింటినీ ఏర్పాటుచేయాలి ఈ కార్యక్రమమంతా మూడవ పంచవర్ష ప్రణాళికకాలంలో ప్రారంభ కావచ్చు. ఆస్పత్రిలో ఈ మార్పులనుచేసి మెడికల్ కాలేజీకి ప్రభుత్వం అధీనంచేయాలి. కాలేజీ వ్యవస్థాపకులు కాలేజీకి అవసరమైన భవనాలను నిర్మించుతారు. (ని. వి.)

వియత్నాంలో వయోజన విద్యా ప్రచారం

హానోయ్, జూన్ 26

ఉత్తర వియత్నాంలో వయోజన విద్యా ప్రచారం ముమ్మరంగా సాగుతోందని వియత్నాం వార్తా సంస్థ వలన తెలుస్తోంది. వివిధ రంగాలకు, వృత్తులకు చెందిన లక్షలాది ప్రజలు యీ ఉద్యమంలో పాల్గొంటున్నారని ఈవార్తాసంస్థ తెలిపింది.

హానోయ్ పరిసరాల్లో నూటికి 99 మంది నిరక్షరాస్యులిప్పుడు వయోజన విద్యాతరగతులకు హాజరవుతున్నారు. హానోయ్నగరంలో నూటికి నూరుమంది హాజరవుతున్నారు.

ఏడు రాష్ట్రరాజధానుల్లోను ఒక నగరంలోను, 15 చిన్నపట్టణాల్లోను, 56 గ్రామాల్లోను ఇప్పటికే పూర్తిగా నిరక్షరాస్యత నిర్మూలించబడింది

ఉచితవైద్య సహాయం పొందడానికి ఆదాయపు పరిమితి హెచ్చింపు

ఆంధ్రశాసనసభ అంచనాలకమిటీ సిఫారసు

హైదరాబాద్, జూన్ 30

జీవితవ్యయం పెరిగిన కారణంగా ఉచిత వైద్య సహాయం పొందడానికిగల ఆదాయపు పరిమితిని రు. 100/- నుండి 200/- వరకు పెంచాలని ఆంధ్ర శాసనసభ అంచనాల కమిటీవారు తమ నాలుగవ నివేదికలో సిఫారసు చేశారు.

తెలంగాణాలో ఇంతవరకు ఇటువంటి ఆదాయపు పరిమితి లేదు.

ఆస్పత్రులలో బయటి రోగులు విశేషంగా వుంటున్నారనీ, వీరికి తగు వైద్యసహాయం జరగడంలేదనీ, ఇందుకు కారణం ఆస్పత్రులలో తగు సిబ్బంది లేకపోవడమేననీ యీ నివేదికలో తెలిపారు.

ఎవరైనా ఒక రోగిని సివిల్ సర్జన్ చూడాలా, అసిస్టెంట్ సర్జన్ చూస్తే సరిపోతుందా అనే విషయం వారికే వదలివేయాలని కమిటీవారు నిర్ణయించారు. ఏదీఏమైనా వైద్య పట్టభద్రులుచేతుల్లో రోగిని వదలటం మాత్రం ఆ రోగి క్షేమం దృష్ట్యా మంచిది కాదని అన్నారు.

ప్రతి ఆస్పత్రిలోను బయటిరోగులను చూచే సిబ్బంది సంఖ్యను పెంచాలనీ, ఈ సందర్భంలో పైవేటు డాక్టర్లు, ఉద్యోగ విరమణ చేసిన మెడికల్ ఆఫీసర్ల సహాయాన్ని తీసుకోవాలనీ అంచనాల కమిటీ వారు సిఫారసు చేశారు. గౌరవ వృత్తిగానా, లేక గౌరవ వేతనాలమీదగానా వీరి సహాయాన్ని కొంత కాలపరిమితి వరకు తీసుకోవచ్చునని సూచించారు.

రోగులను చేర్చుకోవడంలో జాప్యం

రోగులను చేర్చుకోవడంలో జరుగుతున్న అంతులేని జాప్యం గురించి కమిటీవారు పేర్కొంటూ ఈ విధానాన్నంతటా ప్రభుత్వం పునఃపరిశీలించాలని కమిటీ కోరింది. ఆస్పత్రిలో చేరదామని వచ్చేవారికి ఆస్పత్రిలో తగు సహాయం లభించుతుందనే విశ్వాసం నెలకొనేవిధంగా ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని సూచించారు.

రోగులసంఖ్య ఎంతో హెచ్చుతున్నప్పటికీ ఆస్పత్రులలో వారికి యిచ్చే ఆహారపదార్థాల మొత్తం ఏమాత్రం పెరగడంలేదని తెలిపారు. అందుచేత రోగులకిచ్చే ఆహారం నామమాత్రంగా తయారవుతోందని తెలిపారు. అనేక సంవత్సరాలక్రితం నిర్ణయించిన ఈ ఆహార పరిమితులను తిరిగిపరిశీలించాలని, రోగులసంఖ్యను బట్టి హెచ్చించాలని తెలియజేశారు.

నగరాలలో మాత్రమే కేంద్రీకరించబడుతున్న వైద్య సౌకర్యాలను గురించి ప్రస్తావిస్తూ గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలను హెచ్చుచేసే విషయంమై ప్రభుత్వం తన దృష్టిని కేంద్రీకరించాలని కమిటీ వారు తెలియజేశారు. వైద్యశాఖకు పునాదులనుండి నిర్మించుకొని రావాలన్నారు. పల్లెటూళ్ళలో పనిచేసే డాక్టర్లకు వేతనాలు హెచ్చించి తగు సౌకర్యాలు కల్పిస్తే, యువక డాక్టర్లకు ప్రజాసేవాభిలాష కలిగి వారు పల్లెటూళ్ళకు వచ్చే అవకాశాలుంటాయని అన్నారు.

ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేటు ప్రాక్టీసు

ప్రభుత్వ డాక్టర్లుగా ఖాయంగా పనిచేస్తున్న డాక్టర్లకు పైవేటుగా వైద్యం, చికిత్సాలయాలు స్థాపించుకొనే అవకాశం యివ్వరాదని, యిది సాధారణ సూత్రంగా చేయాలని కమిటీ సూచించింది. "గౌరవ వృత్తిగానూ, గౌరవ వేతనం మీదనూ పనిచేసే వారికైతే అటువంటి నిర్బంధాలు పెట్టడం కష్టమైనప్పటికీ, ఇటువంటి వారు తమ రోగులకు ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సహాయం లభింపజేయడానికి తమ పలుకుబడిని ఉపయోగించకుండా చూడాలి.

శ్రీ డాక్టర్లలోరత గురించి అంచనాలకమిటీవారు పేర్కొంటూ వైద్యవిద్యార్థులకు విరివిగా ఉచిత వేతనాలు యివ్వాలనీ, కనీసమైన సదుపాయంలో వారిని ఉద్యోగాలలో తీసుకోవాలనీ తెలియజేశారు.

వైద్యకళాశాలల్లో సీట్లు

వైద్య విద్యాలయాల్లో సక్రమ పరిపాలన, సరియైన నియమావళి ఉండేటట్లు చూడాలన్నారు సీట్లు యివ్వడం విషయంలో పైన్ ఛాన్సలర్కు పూర్తి బాధ్యత యివ్వాలని సూచించారు. ఈ విషయంలో ఎవరి జోక్యమూ ఉండరాదన్నారు. లేదా సెలక్షన్ కమిటీ ఉంటే ఆ కమిటీ నిర్వహణలోకూడా ప్రభుత్వోద్యోగుల జోక్యంగాని, ప్రభుత్వ జోక్యంగాని, రాజకీయ, సాంఘిక ఆదితర సంస్థల జోక్యంగాని ఉండకూడదన్నారు.

సీట్లు యివ్వడంలో నిష్పక్షపాత విధానాలు అమలు జరిగేటట్లు చూడడానికి రాష్ట్రంలోని అయిదు మెడికల్ కాలేజీలకు కలిపి ఒక కమిటీని నియమించాలని సూచించారు.

కాకినాడ, విశాఖపట్నం కమిషనర్ వర్య తీసుకున్నారని అన్నారు.

సమాజ వికాస కేంద్రాల ప్రాంతాల్లో పరిశ్రమాభివృద్ధి

సమాజ వికాస కేంద్రాలున్న 47 ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధికు అవసరాలను పరిశీలించడానికి చర్యలు తీసుకొన్నామని శ్రీ ఎస్. బాగిరెడ్డి (కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు ప్రణాళిక మంత్రి శ్రీ వి. రాజు సమాధానం యిచ్చారు.

పోచంపల్లి హరిజన సాగుదార్లకు రక్షణ

పోచంపల్లిలో హరిజనులు సాగు చేసుకుంటున్న భూమి నుండి వారిని బేదఖల్ చేసి ఒక పెద్ద భూస్వామి అక్కడ ఒక చెరువును లవ్వడానికి సమాయత్తం చేస్తున్నాడనీ, అందుచేత తగు రక్షణ యివ్వాలని కోరుతూ తనకు మహజరు అందిందనీ, ఆ విషయంలో తగు చర్య తీసుకొంటామనీ రెవెన్యూ శాఖా మంత్రి శ్రీ కళా వెంక

కావలెను:

మా టెక్స్, మరియు నిట్కాగుడ్డల అమ్ముటకు, కమిషన్‌పైగాని వేరే రీతి మ్యూపైగాని ఏజెంట్లు కావలెను. షరతులు, వివరాలు ఉచితం.

Asian Textile Mills, Ludhiana.

పామర్రు పంచాయితీ కృష్ణాజిల్లా
టెండరు నోటీసు

పామర్రు పంచాయితీలో ఈ దిగువ నుదహరించిన పనిచేయుటకు 10-7-1958 వ తేదీ సాయంత్రం గం॥ 3.0 ల వరకు పామర్రు పంచాయితీ రిజిస్టర్డ్ కంట్రాక్టర్లనుండి ఈ దిగువ సంతకముచేసినవారిచే టెండర్లు కోరబడుచున్నవి.

పేరిన టెండర్లుఅన్నియు ఆదివారమే సాయంత్రం గం. 3.30 లకు విప్పబడును. ఇతర వివరములు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

పని వివరము: మచిలీపట్నం - హైద్రాబాదు రోడ్డు నుండి కంచెర్ల వారి పురముకుగల మట్టిరోడ్డు మెటలు చేయుట. ఎస్టిమేటు మొత్తం రూ. 12,000/-; టెంటరుతోపాటు చెల్లించవలసిన ఎర్నెస్టు డిపాజిట్ రూ. 600/-లు.

(సం.) టి. ఆంజనేయులు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
గ్రామపంచాయితీఆఫీసు- పామర్రు.
ది 25-6-58

చిట్ టెండరు నోటీసు
నాగార్జున సాగర్ డామ్

యీక్రింద నుదహరించిన పనులకు సీలు చేయబడిన టెండర్లు ఎలక్ట్రికల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారిచే 14-7-58 తేదీ సాయంత్రం 4 గంటల వరకు గుంటూరు జిల్లా; పల్నాడు తాలూకా, విజయపురిసౌత్ P. O. రైట్ బ్యాంకు డామ్‌సైట్ నందలివారిఆఫీసులో తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం గం. 4-05 కు పదరు టెండర్లు తెరువబడును.

టెండరుఫారములు, యితరడాక్యుమెంట్లు 1-7-58 నుండి 10-7-58 వరకు ఒక్కొక్క పనికి సెట్ 1 కి రు 2-04 చొ॥న పైన తెల్పినవారి నుండి లభించును.

పనిపేరు: హిల్ కాలనీలోని హాస్పిటల్ బిల్డింగునకు యింటర్నల్ ఎలెక్ట్రికల్ ఫిటింగ్స్ చేయుట. ఎర్నెస్టుపైకం మొత్తం రు. 180/- పని పూర్తిచేయుటకు గడువు రెండు మాసములు.

2. హిల్ కాలనీలోని హాస్టల్ బిల్డింగునకు యింటర్నల్ ఎలెక్ట్రికల్ ఫిటింగ్స్ చేయుట. ఎర్నెస్టుపైకం మొత్తం రు. 100/- పని పూర్తిచేయుటకు గడువు 2 మాసములు.

కాంట్రాక్టుఫారం: లంప్‌సమ్.

నోటీసు
పబ్లిక్ వర్క్సుడిపార్టుమెంటు
ఆంధ్ర ప్రదేశ్

1. ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను సీలుచేసిన టెండర్లు శ్రీ నాగార్జునసాగర్ సూపరింటెండింగు ఇంజనీరుగారిచే 22-7-58 సాయంత్రం 4 గం. వరకు విజయపురి నార్త్ హిల్ కాలనీలో (నల్లగొండ జిల్లా) వారి ఆఫీసునందు తీసుకొనబడును.

2. టెండరు షెడ్యూల్సు ఖరీదు సీల్సు టాక్సుతో సహా రు 8.16 (ఎనిమిదిరూపాయల పదునాలు నయాపైసలు.)

3. టెండరు ఫారములకుగాను దరఖాస్తు ది 8-7-58 లోపుగా పంపవలయును.

4. టెండరుఫారములు ది 10-7-58 తరువాత అమ్మబడును.

5. కంట్రాక్టు ఫారము L. S.

6. టెండరు ఫారముల ఖరీదు శ్రీ పే అండ్ అకౌంట్సు ఆఫీసరు నెం. 3 విజయపురి నార్త్ వారి పేర చెల్లించి ఆ డ్రాఫ్ట్ టెండరు ఫారముల అప్లికేషనులతో కూడా పంపవలయును.

1. పనిపేరు: నాగార్జునసాగర్ కుడికాలవ 9/0 నుండి 10/0 రీచిలో 9/1 నుండి 9/7.4380 వరకు త్రవ్వుట.
ఎర్నెస్టు మనీ డిపాజిట్టు: రు 3600/-
సెక్యూరిటీ డిపాజిట్టు: రు 3600/-
కాలపరిమితి: 4 మాసాలు.

(సం) యం. ఎ. రహమాన్,
సూపరింటెండింగు ఇంజనీరు.

వాణిజ్యపంట పన్నువసూలు ఆపుచేయకుంటేసత్యాగ్రహం

నర్సాపూర్, జూన్ 25

ఈయేడు గోదావరి తాలూకాలో వాణిజ్య పంటల పన్నులు, తాలూకా ప్రభుత్వం మాఫీ చేయకుంటే, సత్యాగ్రహం చేయాలని తాలూకా రైతు సంఘం తీర్మానించింది. నరసాలంలో పన్నుల రద్దు పంటలు పాడయిన సందర్భాలలో తాలూకాలో తడిసిన్దాను, రివెన్యూ అధికారులు వాణ్యా పంటల పన్నులు నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. పంటలు పోయినందువల్ల, ఈ పన్ను మాఫీ చేయాలని 6 నెలల క్రితమే రైతులు, రైతుసంఘాలు కలెక్టరుకు అర్జీలు పెట్టుకొన్నారు. కలెక్టరుమాడ పన్ను మాఫీ చేయాలని సిఫారసు చేసినట్లు తెలుస్తున్నది. కాని ప్రభుత్వంనుండి నేటికి ఎలాటి పుత్తర్వులు రాలేదు.

చెలకుర్తి, రామడుగు ఫిర్కాలలో కరువు

మిర్యాలగూడెం, జూన్ 22

మిర్యాలగూడెం తాలూకా చెలకుర్తి, రామడుగు ఫిర్కాలను కరువు ప్రాంతంగా ప్రకటించి, ప్రభుత్వం వెంటనే క్షామ నివారణ చర్యలు తీసుకోవాలని నేడిక్కడ సమావేశమైన తాలూకా కమ్యూనిస్టు కమిటీ తీర్మానించింది.

ప్రభుత్వం క్షామ నివారణ కార్యక్రమం ప్రారంభించిన దేవరకొండ తాలూకాలోకన్నా ఈ ఫిర్కాల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నదని, కాబట్టి ప్రభుత్వం తక్షణమే క్రింది చర్యలు తీసుకోవాలని తాలూకా కమిటీ తీర్మానించింది.

1. రేషన్ డిపోలను స్థాపించి ప్రజలకు ధాన్యం సప్లయి చేయాలి.

2. నాగార్జున కాలువ త్రవ్వకం పనిజరిగే ప్రాంతానికి దూరంగావుండే గ్రామాలలో చిన్నచిన్న కాల్వలమరమ్మతు, చెరువుల మరమ్మతు లాంటి కరువుపనులు ప్రారంభించి ప్రజలకు పని కల్పించాలి.

3. డెవెలప్‌మెంటుశాఖద్వారా, పరపతి సంఘాల ద్వారా రైతులకు అప్పులు యిప్పించాలి. వీటన్నింటికంటే వరకు లోన్ల ద్వారా గడ్డి తెప్పించి తక్కువ ధరకు సప్లయి చేయాలి.

గుత్తితాలూకాలో
ధాన్యంధరల పెరుగుదల

ఉరవకొండ, జూన్ 26

గుత్తితాలూకాలో ధాన్యంధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నవి. రూపాయికు మూడు శేర్ల పావు ఇస్తున్న తెల్లజొన్నలు 2 శేర్ల ముప్పావు ఇస్తున్నారు. బియ్యం రూపాయికు నేరుముప్పావు ఇచ్చే రకంధర నేరున్నర అరపావుకు పెరిగింది.

తొలకరి రానందువల్ల తాలూకాలో పలుప్రాంతాలలో విత్తనం పడలేదు. ఫలితంగా వ్యవసాయపు పనులు లేక బీదసాదా పస్తులు పడుకొంటున్నారు. ఈ పరిస్థితులదృష్ట్యా ప్రభుత్వం ఈ తాలూకాలో నిరుద్యోగులకు పని ఏర్పరచాలని తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ బంకా చినరామప్పగారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

గోరుచుట్టుపై
రోకటిపోటు
జమీందారులనుండి తక్కావీ బకాయిల వసూళ్ళు

గిద్దలూరు, జూన్ 26

వర్షాలులేక, పైర్లుపాడయి, క్షామ పరిస్థితులేర్పడిన కంభం, మార్కాపురం తాలూకాలలో 52 లో ఇచ్చిన కరువు అప్పుల బకాయిలకై రెవిన్యూ అధికారులు రైతులకు నోటీసు లిస్తున్నారు. మూడు సంవత్సరాల కంతులు ఒక్కసారిగా కట్టవలసిందిగా అధికారులు రైతులను నిర్బంధిస్తున్నారు.

దీనిపై కర్నూలుజిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ తుపాకుల బసయ్య ఒక పత్రికాప్రకటన చేస్తూ ఈ వసూళ్ళను ఈ సంవత్సరాంతంవరకు వాయిదా వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

గుజరాత్ పాత్రికేయులు

అహమ్మదాబాద్‌నుండి స్వయంగా "జనతంత్ర" అనే ఒక దినపత్రికను నడపడానికి నిర్ణయించుకొన్నారు.

పక్కాబీ అప్పులకు ఆరుంకాలు

కర్నూలు, జూన్ 25

జిల్లా రైతుసంఘ సమావేశ కార్యదర్శి శ్రీ యం. రామారావుగారు ఇలా ప్రకటిస్తున్నారు:

శ్రీకాకుళంజిల్లాలో టెక్కలి సోంపేట తాలూకాలు, పాత పట్టణము తాలూకాలో చాపర, తెలుగారు ఫిర్కాలు, ఇచ్ఛాపురం తాలూకాలో 22 గ్రామాలు ప్రభుత్వంచే కరువుప్రాంతముగా పరిగణింపబడినవి. అందుచేత వాటి ఘనతికి శిస్తువసూళ్ళు, తక్కావీ, బండిపోతుల అప్పులు వసూలు వసూళ్ళు వాయిదా వేయబడినవి.

ప్రభుత్వానికి అప్పులున్నప్పటికీ అప్పుపడ్డ పట్టాదారుకు కొత్తఋణం నుంజూరు చేయరాదనే నిబంధన వల్ల కరువు ప్రాంతంలోని చాలామంది రైతులకు కొత్త తక్కావీ రుణాలు నిరాకరించడం జరుగుతున్నది.

రైతులందరు ఏదోఒక రూపంలో ప్రభుత్వానికి బాకీపడివుంటుట సహజం.

అందుచేత కరువు ప్రాంతమునకు మాత్రం పట్టాదారుడు ప్రభుత్వంనకు బాకీవున్న నిబంధన మినహాయించి కొత్త తక్కావీ అప్పులు విస్తారంగా మంజూరు చేయాలని కోరుతున్నాను.

నాగార్జునసాగర్
నిర్మాణం ఒకే దశలో
జరగాలని విజ్ఞప్తి

నెల్లూరు, జూన్ 21

నెల్లూరుజిల్లా సోషలిస్టు పార్టీ కార్యవర్గం మొన్న విజయవాడలో శ్రీ గణపం రాజారాంరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణమునుగూర్చి యీ క్రింది తీర్మానం చేసింది.

"ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ద్వారానూ, యితర విశ్వసనీయ వర్గములద్వారా తెలియవస్తున్న సమాచారమును బట్టి నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణము ప్రస్తుతానికి మొదటి దశకు మాత్రము పరిమితమై వుంటుందని, రెండవదశను గూర్చి కేంద్ర ప్రభుత్వము యే విధమైన హామీ యిచ్చుటకుగాని, బాధ్యత వహించుటకుగాని అంగీకరించుటలేదని తెలుస్తున్నది. ఈ పోకడలపట్ల జిల్లా సోషలిస్టుపార్టీ తన తీవ్ర ఆందోళన ప్రకటిస్తూ, ఆ విధంగా ప్రాజెక్టు నిర్మాణంలో వివిధదశలనుధ్యాలాయాపన జరిగే యెడల అది తరతరాలుగా దుర్భర దారిద్ర్యముతో కష్టనష్టములపాలై, నాగార్జున సాగర్‌పై కొండంత ఆశపెట్టుకొని ఉన్న నెల్లూరుజిల్లా మెట్ట తాలూకాల ప్రజలకు నమ్మకద్రోహము కాగలదని రాష్ట్ర, కేంద్రప్రభుత్వములను జిల్లాపార్టీ హెచ్చరిస్తున్నది."

రాత్రి 9 గంటలకు స్థానిక పంచాయితీబోర్డు మెంబరు శ్రీ జాపల్లి నరసయ్యగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. శ్రీయుతులు పవని శ్రీధరరావు, గండికోట వెంకటేశ్వర్లుగారలు జీవరాజకీయ పరిస్థితులపై ప్రసంగించారు.

సభలు సమావేశాలు

గుంటూరుజిల్లా కమ్యూనిస్టుకమిటీ సమావేశం జూలై 10, 11, 12 తేదీలలో గుంటూరులో జరుగుతుంది.

♦ ♦ ♦

కృష్ణాజిల్లాలో పశు ఉత్పత్తి పోషణదారుల సంఘమును ఏర్పాటు చేయుటకుగాను జూలై 7 వ తేదీ మధ్యాహ్నము 3 గంటలకు విజయవాడలో కృష్ణాజిల్లా పశుసంరక్షణ ఆఫీసులో రైతుల సమావేశము జరుగుతుంది.

♦ ♦ ♦

నల్లగొండజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం జూలై 10 వ తేదీ ఉదయం 9 గంటలనుండి జిల్లా కార్యాలయంలో నల్లగొండలో జరుగుతుంది.

♦ ♦ ♦

మూడవ ఆంధ్ర ప్రదేశ్ మైకార్మిక మహాసభ కలిచేడు మైదానం కేంద్రంలో జూలై 7 న జరుగుతుంది.

పెదనందిపాడు
పరణం అక్రమాలు
రెవిన్యూమంత్రికి వినతి పత్రం సమర్పణ

హైద్రాబాద్, జూన్ 27

శాసనసభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి పెదనందిపాడు గ్రామ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యస్. ఎ. పరి, గ్రామ సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. సుబ్బయ్య, గ్రామ కాంగ్రెసు పెద్ద శ్రీ యస్. సుబ్బారావు ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ శాఖా మంత్రిని కలుసుకుని పెదనందిపాడు గ్రామ కరణంచేసిన అక్రమాలను వివరిస్తూ వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరిస్తున్న పెదనందిపాడు గ్రామ కరణంగారి మీద వెంటనే చర్య తీసుకోవాలని అందులో కోరారు.

పెదనందిపాడు గ్రామానికి ఆనుకునివున్న చింతలపోరం కు డి. నం. 79/2 ఖాళీస్థలంలో కడు బీదలు 26 కుటుంబాలవారు యిండ్లు వేసుకున్నారు. ఇండ్లస్థలాలకు ఏవిధమైన ఆక్షేపణ లేదనిన్ని 1365 ఫసలీనుండి ఆక్రమణలన్నింటినీ నిరాక్షేపణ కరమైనవిగా రిమార్కులు వ్రాస్తూ, మామూలు పన్ను రేటును విధించవలసిందని, వెంటనే నేలట్లు, స్కెచ్చిత్తయారుచేసి "కన్‌వర్షన్ ప్రపోజల్సు" పంపవలసిందని ఉత్తరువుచేస్తూ మెమొరాండం నకలును కాకుమానురి వెన్యూ యినస్పెక్టరుకు, పెదనందిపాడు గ్రామ కరణానికి పంపివున్నారు.

ఈస్థలాల విషయమై గ్రామపంచాయితీబోర్డువారు, గ్రామోద్యోగులతోసహా గ్రామ ప్రజలందరూ వారికి పట్టాలిచ్చేయుటకు, ఏవిధమైన ఆక్షేపణలేదని వారికి వెంటనే పట్టాలు యివ్వవలసిందని ప్రభుత్వానికి పిటీషన్‌లుగూడా పంపుకొని వున్నారు.

అప్పటినుంచి "కన్‌వర్షన్ ప్రపోజల్స్" పంపుతానని, తాలూకా ఆఫీసు తదితరచోట్ల ఖర్చుఖాతాయని చెపుతూ గ్రామకరణం శ్రీ సంకా సీతారామయ్యగారు యిప్పటికి వారిదగ్గర రు 1000 లు తీసుకున్నారు. వారు కడు బీదవారగుటవల్ల గత సంవత్సరం యిక యివ్వలేమన్నారు. అంతట కరణం కోపంగా మీకు పట్టాలు వచ్చినప్పుడు చూస్తాములే అని బెదరించి, వారి "బి" ఫారాలమీద రిమార్కులు వ్రాసి ఈ సంవత్సరం వారిదగ్గర వెనాల్టీ వసూలుచేసి వున్నారు.

కరణం శ్రీ సంకా సీతారామయ్యగారు అక్రమంగా లంచం తీసుకున్నందుకు, ప్రభుత్వ ఉత్తర్వులనుతొక్కిపట్టినందుకు, అక్రమంగా వెనాల్టీ విధించినందుకు, వెంటనే చర్యలు తీసుకోవాలి.

ఈ వివరాలన్నీ విన్న మంత్రిగారు తప్పక విచారణ జరిపించి తగు న్యాయం కలుగజేస్తామని వాగ్దానం చేశారు.

ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రంలో దుబారా
రు5,000 లు ఖర్చు పెట్టి 25 ఎకరాలలో 35 బస్తాలు మాత్రమే పండించిన వైనం!

['విశాలాంధ్ర' విలేఖరి]

వైరా, జూన్ 29

ఖమ్మం జిల్లా వైరా పరి పరిశోధనా కేంద్రంలో వ్యవసాయ శాఖవారు 25 ఎకరాలలో దాళవా నాటి, 35 బస్తాల ధాన్యాన్ని పండించారు! పంట చేతికివచ్చేవరకు సుమారు రు. 5000 లు ఖర్చు అయినట్లు తెలుస్తూంది.

వైరా, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన 12 మంది బీద రైతులనుండి 25 ఎకరాల మాగాణి భూమిని ప్రభుత్వ వ్యవసాయశాఖవారు నిర్బంధంగా స్వాధీనంచేసుకున్న విషయం "విశాలాంధ్ర" పాఠకులకు విదితమే. ఈ భూమిని స్వాధీనపరచుకుని రెండు సంవత్సరాలు కావస్తుంది. అయినప్పటికీ రైతులకు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదు. నష్టపరిహారం కొరకు రైతులు ప్రభుత్వానికి ఎన్నో దరఖాస్తులుపంపుకున్నారు. జిల్లాకలెక్టరువద్దకు స్వయంగా వెళ్ళి పరిహారం ఇప్పించ వలసిందిగా మొరపెట్టుకున్నారు. కాని వారిగోడునినేనాథుడు కనిపించలేదు. వారికున్న చారెడు భూమిని ప్రభుత్వం స్వాధీనపరచుకోవడంవల్ల చేసుకోవడానికి చేతి భూమిలేక, తినుటకు తిండికొరకక పస్తులతో అలమటిస్తున్నారు.

ఒక సంవత్సరం బీడు

రైతులవద్దనుండి స్వాధీనం చేసుకోవడంతోనే సేద్యం చేయడానికి డిపార్టుమెంటు అధికారులు ఇవ్వలేదని మొత్తం భూమిని బీడుపెట్టివుంచారు. దీనికి చుట్టుప్రక్కలవున్న భూమి ఎకరానికి సగటున 12 బస్తాల పంట పండింది. ఈ 25 ఎకరాల భూమి సేద్యం చేసివుంటే కనీసం 500 బస్తాల ధాన్యం పండి వుండేదని రైతుల అభిప్రాయం. అటు ప్రభుత్వం సేద్యం చేయక; ఇటు రైతులను చేరనివ్వక 500 బస్తాల ధాన్యం పండే భూమిని బీడుపెట్టి వుంచింది.

దాళవా పంట

మొదటి పంటపోగా నేసవి వచ్చేవరకు ప్రభుత్వం సేద్యం చేయడానికి వుత్తరువులు ఇచ్చింది. వ్యవసాయశాఖవారు ఈ భూమిలో దాళవా పండించడానికి పూనుకున్నారు. అప్పటికి ప్రాజెక్టులో 8 అడుగుల నీరు మాత్రమే వున్నది. ఇప్పుడు యీ దాళవాకు ప్రాజెక్టులో వున్న నీరు కాస్త వదిలేస్తే వచ్చే పంటకు నారు మళ్ళుకుగూడ నీరువుండదని, ప్రాజెక్టు కైతాంగం దాళవా చేయవద్దని ఆందోళన చేశారు. ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపుకున్నారు. కాని ప్రభుత్వం ఆ విజ్ఞప్తులన్నీ పెడచెవినిపెట్టి దాళవా చేయడానికి 5 వేల రూపాయలు మంజూరు చేసింది. ఈ సొమ్ము ఖర్చుపెట్టి 25 ఎకరాలలో 35 బస్తాల ధాన్యం పండించారు.

భద్రాచలం గ్రామ ఉద్యోగుల సమ్మె
విరమణకు జిల్లా ప్రచార కార్యదర్శి సలహా

పెద్దాపురం, జూన్ 25

తూర్పు గోదావరిజిల్లా గ్రామోద్యోగులసంఘ ప్రచార కార్యదర్శి శ్రీ సారంగు వరహాలరావు ఇలా ప్రకటిస్తున్నారు:

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు పెద్దాపురం పట్టణమునకు విచ్చేసిన సందర్భంలో నేను వారిని జూన్ 18 న కలుసుకొని భద్రాచలం, నూగూరు తాలూకాల గ్రామోద్యోగుల పరిస్థితిని గురించి ప్రశ్నింపగా, వారు యీ దిగువ విధముగా సమాధాన మిచ్చారు.

"సమ్మె ప్రయత్నం విరమిస్తే గాని నేనేమీ చేయదలచుకొనలేదు. ఉత్తర్వులు నేనే కూడా నా టేబులోనే వుంచుకొన్నాను." వాస్తవంలో తప్పు గ్రామోద్యోగులదికారు.

ఏమైనప్పటికీ, భద్రాచలం తాలూకా గ్రామోద్యోగ సోదరులకు నా మనవి యేమనగా, మీ మీ తాలూకా విషయంలో ఉత్తర్వులు జారీచేసివున్నట్లు రెవిన్యూ మంత్రి నోటి నుండి వచ్చింది. ఆ ఉత్తర్వుల వివరాలను మనం తెలుసుకొనవలసి యున్నది. సమ్మె యింకనూ ప్రారంభంకాలేదు. కాబట్టి సమ్మె విరమింపబడ్డట్లు తీర్మానించుటవల్ల గ్రామోద్యోగుల ప్రతిష్ఠకు యట్టి భంగపాటుకలుగజాలదు. కాబట్టి, భద్రాచలం తాలూకా గ్రామోద్యోగులు సమ్మెను విరమించినట్లు క్రొత్త తీర్మానమును ఆమోదించి, వాటి ప్రతులను ప్రభుత్వానికీ, పత్రికలకుపంపి, యీ సమస్య పరిష్కారమునకు సహాయపడవలెనని వినయపూర్వకముగా కోరుచున్నాను.

ఇట్టి తీర్మానము ప్రభుత్వానికి చేరిన వెంటనే ప్రభుత్వం, తమ వుత్తర్వులను ప్రకటింపగలదని ఆశిస్తున్నాను.

ప్రభుత్వ ముద్రణాలయం
కార్మికుల కోర్కెలు

కర్నూలు, జూన్ 22

ప్రభుత్వం వెంటనే సమస్యను నిర్ణయించాలని కోరుతూ ప్రభుత్వ ముద్రణాలయ కార్మికుల వార్షిక సమావేశం నేడు తీర్మానించింది. సమావేశానికి సంఘ అధ్యక్షుడు శ్రీ డి. సి. సుబ్బన్న అధ్యక్షత వహించారు. కార్యదర్శి నివేదికను ఆమోదించిన తరువాత ప్రభుత్వ వైద్యాలయ కార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ నీలం రామచంద్రయ్య, బ్యాంకు ఉద్యోగుల సంఘం తరఫున శ్రీ కోటేశ్వరరావు మొదలగువారు తమ సభాభాంక్షలందజేస్తూ ప్రసంగించారు.

తరువాత, ముద్రణాలయ కార్మికులకు జీతాలు పెంచాలనీ, బకాయిపడిన ఇంక్రిమెంట్లు చెల్లించాలనీ, మద్దాలు మార్జాకులు మొదలగువారి కందరికి అదనపు కరువుభత్యం ఆరు రూపాయలు చెల్లించాలనీ, ప్రతి కార్మికునికి సంవత్సరానికి 2 జతల దుస్తులివ్వాలని మొదలగు తీర్మానాలు ఆమోదించారు.

నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. దీనికి శ్రీ టి. బాలయ్య అధ్యక్షులు. శ్రీ ఎన్. హనుమంతరెడ్డి ప్రధాన కార్యదర్శి.

మధిర తాలూకా
రైతుసంఘ సమావేశం

మధిర, జూన్ 25

మధిర తాలూకా రైతుసంఘ కార్యవర్గం నేడిక్కడ శ్రీ కొండబోలు వెంకయ్య అధ్యక్షతన సమావేశమై తాలూకాలో 4 వేలకు తగ్గకుండా రైతుసంఘ సభ్యత్వం చేర్పించాలని నిర్ణయించింది. తాలూకా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరావు జిల్లా రైతుసంఘ కార్యదర్శిగా ఎన్నుకోబడినందువల్ల, ఆయనస్థానే, శ్రీ సురావరపు జానకిరామయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

విరాళం

ఏలూరు, జూన్ 27

కొల్లేరు బంజరులో 50 ఎకరాలు సమిష్టి సాగు చేసుకొంటున్న అప్పారావు పాలెం వ్యవసాయ కూలీల కమ్యూనిస్టు పార్టీకి 116 రూపాయలు విరాళ మిచ్చారు.

సమిష్టిగా వ్యవసాయం చేస్తున్న వీరంతా యస్. యల్. నాయుడిని ఏర్పాటు చేసుకొని, దాన్ని రిజిస్టరు చేయించడానికి, జిల్లా సహకార శాఖాధికారికి దరఖాస్తు పంపుకొన్నారు.

లేఖలు
హైస్కూళ్ళలో టీచర్లను తగ్గించేచర్య

మహాశయా,

కడపజిల్లా హైస్కూళ్ళలోని టీచర్లను యికపై వారానికి 24 పీరియడ్లుగా 28 నుండి 30 వరకు పీరియడ్లు ఎక్కువచేసి, ఎంతమంది టీచర్లను తగ్గించవచ్చునికి అవకాశం వున్నదో తెల్పాలని జిల్లాబోర్డువారు హెడ్మాష్టర్లను కోరారు.

పీరియడ్లసంఖ్య పెంచడంద్వారా ఎంతమంది టీచర్లను తగ్గించి ఎంత డబ్బును మిగుల్చుకోవచ్చుననే ఆలోచన తప్పితే ఆ చర్యవల్ల విద్యార్థులు పడిపోవడం, ఉపాధ్యాయుల్లో కలిగే నిరుద్యోగం, జరుగుబాటు వాతావరణం మొదలైనవి ఎలా సంభవిస్తాయో బోర్డువారు ఆలోచించడం లేదు. జిల్లాబోర్డువారి వద్ద డబ్బు లేదు. లోటు బడ్జెటును పూడ్చాలి. వాస్తవమే. కాని బోర్డులో జరుగుతున్న యితర విధాలైన దుబారాను తగ్గించి ప్రభుత్వం నుండి సెన్సులు, గ్రాంటులు అధికంగా సంపాదించి, లోటును భర్తీ చేయం ఆలోచనకు పూనుకోకుండా ఉపాధ్యాయులను తగ్గించుటకే దృష్టిని కేంద్రీకరించుట ఉచితంకాదు.

శనివారాల్లో అర్ధదినం పనిచేయవలసి వచ్చుటచేతనే టీచర్లు తాము దిద్దవలసిన వందలాది కాంపోజిషన్ పుస్తకాలు దిద్దలేకపోవడం పరీక్షపేపర్లు సరిదిద్దలేక బాధపడు తుండగా, పీరియడ్ల సంఖ్య పెంచి వారికా విశ్రాంతి కూడా లేకుండా చేయడం విద్యాభివృద్ధికి విఘాతం కల్గిస్తుంది. అంతేగాక ఉద్యోగంలోవున్న వారికి కొందరకు వుద్యోగం వూడిపోతుంది. లేదా ఉపాధ్యాయులు అదనపుక్రమ చేయడం ద్వారా మరిరెండు సంవత్సరాల వరకు కొత్త ఉపాధ్యాయులకు అవకాశమే దొరకదు.

ఈ అన్ని సమస్యలను సానుభూతితో ఆలోచించి పీరియడ్లసంఖ్య పెంచుతూ చేసిన ఉత్తర్వును ఉపసంహరించు కోవాలని కడపజిల్లా బోర్డువారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

వి. విజయరామరాజు,
సంపాదకుడు, 'ఉపాధ్యాయ' కడప.

మార్కెటింగ్ కమిటీ
అధ్యక్షుని అక్రమాలు

మహాశయా,

ఎంతోకాలంనుంచీ మార్కెటింగ్ కమిటీని అంటిపెట్టుకుని వుండి పనివున్నా లేకపోయినా, ఆదాయాలు పొందినా పొందకపోయినా, దానినే అంటి పెట్టుకుని పని దొరికినరోజునే తమ కష్టాలు యీడేరుతవనే గంపెడంత ఆశతో వున్న 40 మంది మహా కూలీలను లేశమాత్రమైనా కనికరించకుండా సాంప్రదాయాలను పాటించకుండా గుంటూరు పొగాకు మార్కెటింగ్ కమిటీ కామినేనెడ్ వైర్‌మన్‌గారు వారందరినీ దారుణంగా తొలగించి ఆ స్థానే పని తెలియని తన స్వంత మనుషులను, తన కొరకు పనిచేసే మనుష్యులను ప్రవేశపెట్టారు. ఇదేనా, యీ కామినేనెడ్ వైర్మన్‌గారివల్ల కాంగ్రెసు పెద్దలు ఆశించిన అభివృద్ధి?

పమిడికోటయ్య,
అగ్రహారం, గుంటూరు.

శ్రీ రామకృష్ణయ్యకు సన్మానం

కడప, జూన్ 28

రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గంనుండి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నికైన శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారికి ఈ నెల 25 తేదీ సాయంకాలం కడప మునిసిపల్ బ్రాంచి సెకండరీస్కూలులో స్థానిక హైస్కూల్ టీచర్ల సన్మానం జేశారు. ఈ సందర్భంలో జరిగిన కడప మునిసిపల్ హైస్కూల్ హెడ్మాష్టర్ శ్రీ వై. వి. సుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు. 100 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

శ్రీ టి. వెంకటనరసయ్యగారు సింగరాజుగారికి సన్మానపత్రం సమర్పిస్తూ సెకండరీ ఉపాధ్యాయులు బలీయమైన ఉద్యమాన్ని నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సభాధ్యక్షులు ఉపన్యసిస్తూ, దయనీయ స్థితిలోనున్న ఉపాధ్యాయులకు సింగరాజు గెలుపు ఒక ఆశాజ్యోతి అన్నారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని మంటగలిపే ఉత్తర్వులను మొట్టమొదట రద్దుచేయించాలని విజ్ఞప్తి చేశారు. టీచర్లను, హెడ్మాష్టర్లను, అనర్హులుగా ప్రకటించే 98 బి. లాంటి జి.వో.లు, ఉపాధ్యాయులపై వైరవిహారం చేస్తున్నాయని చెప్పారు. ఆత్మగౌరవాన్ని మంటగలిపే చట్టాలన్నీ అలాగేవుంచి ఉపాధ్యాయులను ఆదర్శంగా వుండాలని ఆశించడం హాస్యాస్పద మన్నారు.

శ్రీ వద్దర్సనం సుబ్బరామశర్మ, సింగరాజుగారిని అభినందిస్తూ, ఎయిడెడ్, హైస్కూల్ ఉపాధ్యాయులకు యింటి అద్దెల అలవెన్సు, రు. 6 ల అదనపుకరువుభత్యం ఇప్పించాలని, తెలుగు పండితులు త్రిభాషా సూత్రాలనే నిస్సంధాన్ని తొలగించడానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ కేవిడ్‌కోల్ గారుమాట్లాడుతూ సింగరాజుగారి ఎన్నికల ప్రణాళిక మనంతోనే వారికంటె చాలామితరంగా వుందని, దాని ప్రకారంవారు తమ కార్యక్రమాన్ని పాటించగలరనే విశ్వాసం వెలిబుచ్చారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ సింగరాజుగారు ఉచితరీతిన జవాబు చెప్పారు.

రాజమహేంద్రవరం అమృతగార్ శిక్షణ పథకంక్రింద హైద్రాబాదులో 12 మంది బాలురకు బ్యాడ్మింటన్ తర్ఫీదు యిస్తున్నారు.

శులేఖా పెన్ సంతృప్తి నిచ్చును



సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
పెన్ మెన్స్ ఇండస్ట్రియల్ సర్వీసెస్,
కాండిస్లి, బొంబాయి-3, యస్. డి.
లోకల్ సేల్సు:
12, షామ్‌పెట్ పేటి, బొంబాయి

చీకటిలో మీ సహవాసి



మీ బేటరీ వైపు
నమ్మకముగా వెలుగుటకు ఎల్లప్పుడూ
ఎస్ట్రెలా బేటరీ వుపయోగించండి
అది చాలాకాలము వరకు ఎప్పుడు ప్రకాశవంతమైన వెలుగునిచ్చును.

ఎస్ట్రెలా బేటరీస్ లిమిటెడ్
బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - కలకత్తా - కాన్పూరు

"తెలుగును రాజభాషగా చేస్తూ త్వరలో బిల్లును ప్రవేశపెట్టండి"

ఆంధ్ర ప్రభుత్వానికి శాసనసభలో స్పీకర్ శ్రీ కాళేశ్వరరావుగారి సూచన

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, జూన్ 30

తెలుగును ఆంధ్రలో రాజభాషగా చేస్తూ సాధ్యమైనంత త్వరలో బిల్లును ప్రవేశపెట్టవలసిందిగా నేడు రాష్ట్ర శాసనసభలో స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రభుత్వానికి సూచన చేశారు.

శాసనసభా కార్యక్రమాల నిర్వహణకోసం కొత్తగా తయారు చేయబడిన నిబంధనలపై నేడు సుదీర్ఘంగా శాసనసభలో చర్చ జరిగిన సందర్భంలో స్పీకర్ ఈ సూచన చేశారు.

సభలో కార్యక్రమాలు తెలుగులో జరగాలన్న అడ్‌హాక్ కమిటీ సూచన చర్చకురాగానే కామరేడ్ చేయబడిన ఆంగ్లో - ఇండియన్ సభ్యుడు ఫెర్నాండెజ్ అందుకు తన అభ్యంతరం తెలిపారు. తెలుగును అధికార భాషగా చేస్తూ శాసనం చేసిన తరువాతనే భాషకు సంబంధించిన 348 నిబంధనను మార్చడానికి వీలవుతుందని ఆయన వాదించారు. ఆయన అభ్యంతరాన్ని స్పీకర్ కొట్టివేశారు.

దానిపై శాసనసభా కార్యక్రమం అధికార భాష (ఇంగ్లీషు) లోనే జరగాలనీ, ఇంగ్లీషులో తన అభిప్రాయాలను వ్యక్తపరచలేనివారు స్పీకర్ అనుమతితో మరో భాషలో మాట్లాడవచ్చునని ప్రభుత్వం తరఫున ఒక సవరణ ప్రతిపాదించబడింది.

ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు మాట్లాడుతూ అసలు నిబంధననే తొలగించితే బాగుంటుందని సూచించారు. సభలోని వారంతా కార్యక్రమం తెలుగులోనే జరగాలని కోరుతున్నప్పుడు ప్రభుత్వం తరఫున ఇంగ్లీషులో కార్యక్రమం జరగాలన్న సవరణ ప్రతిపాదించటంలో అర్థం లేదని ఆయన అన్నారు. ఇందుకు ప్రత్యేకంగా ఏ నిబంధనా వుండవలసిన పనిలేదనీ, రాజ్యాంగంలోని మూడో షెడ్యూలు ప్రకారం అధికారభాషగా చేస్తూ శాసనం చేసిన తరువాతనే భాషకు సంబంధించిన 348 నిబంధనను మార్చడానికి వీలవుతుందని ఆయన వాదించారు. ఆయన అభ్యంతరాన్ని స్పీకర్ కొట్టివేశారు.

దానిపై శాసనసభా కార్యక్రమం అధికార భాష (ఇంగ్లీషు) లోనే జరగాలనీ, ఇంగ్లీషులో తన అభిప్రాయాలను వ్యక్తపరచలేనివారు స్పీకర్ అనుమతితో మరో భాషలో మాట్లాడవచ్చునని ప్రభుత్వం తరఫున ఒక సవరణ ప్రతిపాదించబడింది.

ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు మాట్లాడుతూ అసలు నిబంధనను తొలగించితే బాగుంటుందని సూచించారు. సభలోని వారంతా కార్యక్రమం తెలుగులోనే జరగాలని కోరుతున్నప్పుడు ప్రభుత్వం తరఫున ఇంగ్లీషులో కార్యక్రమం జరగాలన్న సవరణ ప్రతిపాదించటంలో అర్థం లేదని ఆయన అన్నారు. ఇందుకు ప్రత్యేకంగా ఏ నిబంధనా వుండవలసిన పనిలేదనీ, రాజ్యాంగంలోని మూడో షెడ్యూలు ప్రకారం అధికారభాషగా చేస్తూ శాసనం చేసిన తరువాతనే భాషకు సంబంధించిన 348 నిబంధనను మార్చడానికి వీలవుతుందని ఆయన వాదించారు. ఆయన అభ్యంతరాన్ని స్పీకర్ కొట్టివేశారు.

స్పీకర్: తెలుగును మన రాష్ట్రానికి రాజభాషగా చేస్తూ శాసనాన్ని చేసినప్పుడే ఇప్పుడీ చర్చలో బయటపడిన చిక్కులన్నీ తొలగిపోగలవు. మీరుచాలామందివున్నారు. మీరందరూ కలసి, అధికారభాషా బిల్లును ప్రభుత్వం త్వరగా ప్రవేశపెట్టేటట్లు, మీపలుకుబడిని ఉపయోగించలేకపోతే, నే నేమి చేయగలను? సాధ్యమైనంత త్వరలో తెలుగును మన రాష్ట్రంలో రాజభాషగాచేసే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టాలని నేను సూచించుతున్నాను.

కేరళలో కమ్యూనిస్టుల బలం పెరిగింది

సేఠ్ గోవిందదాస్ అభిప్రాయం

తిరుచినాపల్లి, జూన్ 30

కేరళలో కమ్యూనిస్టుపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రాష్ట్రంలో ఆ పార్టీ బలపడిందని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు సేఠ్ గోవిందదాస్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

కేరళలో పరిపాలనా సంస్కరణలు

తిరువనంతపురం, జూన్ 30

పరిపాలనా సంస్కరణల కమిటీ నివేదిక యింకా తయారు కాలేదనీ, తయారు కాగానే దానిని ప్రకటించగలమని నేడు కేరళ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

ఆ నివేదికను అమలుజరిపేముందు శాసనసభలో చర్చకు ప్రవేశపెట్టగలమనీ ఆయనన్నారు.

విజయవాడ యస్.ఆర్.ఆర్. అండ్ సి. వి. ఆర్. కళాశాల

నేటినుండి ఆంధ్రప్రభుత్వం తీసుకోవడానికి నిర్ణయం

విజయవాడ, జూలై 1

విజయవాడలోని యస్.ఆర్.ఆర్. అండ్ సి. వి. ఆర్. కాలేజిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేటి నుండి తన నిర్వహణ క్రిందకు తీసుకోవడానికి నిర్ణయించుకొన్నది.

ఈ కాలేజీని 1937 జూలై 1వ తేదీన యార్లగడ్డ రాజాగారు తన తండ్రి పేరుతో స్థాపించారు. ఆ తరువాత దాదాపు పడేండ్లకు విజయవాడ పౌర ప్రముఖులు శ్రీచుండూరు వెంకటరెడ్డిగారు ఈ కళాశాల పాలకవర్గంలో సభ్యులుగా చేరారు. అప్పటినుండీ ఈ కళాశాల శ్రీ రాజా రంగయ్యప్పారావు, అండ్ సి. వి. రెడ్డి కాలేజీగా వ్యవహరించబడుతున్నది.

కళాశాల నిర్వహణ సంతృప్తికరంగాలేదనీ, దీనిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని స్వయంగా నడపాలని కొంతకాలంగా ఆందోళన జరుగుతున్నది.

ఈ కళాశాలను ఆంధ్ర ప్రభుత్వం తీసుకోవడానికి నిర్ణయించి ప్రథమ వర్యగా గుంటూరు డివిజనల్ స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్ శ్రీదీనదయాళ్ నాయుడు గారిని యస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కాలేజీకి ప్రత్యేకాధికారిగా నియమించింది. ఆయన నేడు ఇక్కడికి వచ్చి బాధ్యత తీసుకున్నారు.

కొన్ని రకాల ఖనిజ తైలాల ధరల తగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 29

ఖనిజ తైలాలను పంపకంచేసే వివిధ కంపెనీలకు, ప్రభుత్వానికిమధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగా కొన్ని రకాల తైలాల ధరలను తగ్గించడానికి ఆ కంపెనీలు అంగీకరించాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ తగ్గింపు 1958 మే నెల 20 వ తేదీనుండి వర్తిస్తుంది.

శ్రీమతి రోశమ్మ శాసనసభలో ప్రమాణ స్వీకారం

తిరువనంతపురం, జూన్ 30

కేరళరాష్ట్రంలో శాంగ్రెసు, ఇతర ప్రతిపక్షాలూ అనుసరిస్తూన్న కమ్యూనిస్టు వ్యతిరేక ఇలాగే కొనసాగినట్లయితే, చైనాలో ఏర్పడిన పరిస్థితుల్లాంటివే మన దేశంలో ఏర్పడే ప్రమాదం ఉందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకర నంబూద్రిపాద్ కోయంబత్తూరులో ఒకసభలో అన్నమాటలు నేడు కేరళ శాసనసభలో ప్రస్తావనకు వచ్చాయి.

ముఖ్య మంత్రి ఇలాంటి ప్రసంగం కోయంబత్తూరులో చేశారా అని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. సి. అబ్రహామ్ అడిగారు.

దానిమీదట ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, తిరువనంతపురంలో ఒక పత్రికా గోష్ఠిలో తాను చేసిన ప్రకటన ప్రతిని సభకు సమర్పించారు.

కాంగ్రెస్ పార్టీలో సహా ప్రతిపక్షాలు గ్రుడ్డిగా అనుసరిస్తున్న కమ్యూనిస్టు వ్యతిరేక విధానాలూ, ప్రజలను కమ్యూనిస్టు, కమ్యూనిస్టు వ్యతిరేకం అనే రెండు శిబిరాలుగా చీల్చడమూ, కొనసాగినట్లయితే లోగడ చైనాలోని పరిస్థితుల్లాంటి పరిస్థితి మనదేశంలోకూడా ఏర్పడేందుకు దారితీయగలవని మాత్రమే తాను అన్నానని శ్రీ నంబూద్రిపాద్, ఈ ప్రశ్నలకు జవాబుచెప్పారు.

హింసాత్మక చర్యలకూ, 'శాంతి సిద్ధాంతాన్నీ' కమ్యూనిస్టుపార్టీ ఇంకా విశ్వసిస్తున్నదా అని ఒక సభ్యుడు అడిగాడు.

అసెంబ్లీ గత సమావేశంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ చాకో సాగించిన లెదరింపులను శ్రీ నంబూద్రిపాద్ జ్ఞాపకంచేసి, ఆలాంటి హింసావిధానంలో కమ్యూనిస్టు పార్టీకిగాని, తమ ప్రభుత్వానికిగాని విశ్వాసంలేదని అన్నారు.

ప్రశ్నోత్తరాల అనంతరం శ్రీ చాకో, కొనుకటి సమావేశంలో తానన్న మాటలకు వివరణఅంటూ కొంత మాట్లాడారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రత్యేక సాయుధ దళాలను తయారు చేస్తున్నట్లూ, రాష్ట్రంలో కమ్యూనిస్టు కార్యకర్తలు దౌర్జన్యాలను ప్రారంభించినట్లు తనకు వర్తమాన మందిందని తాను సమావేశంలో అన్నానన్నారు. కమ్యూనిస్టు కార్యకర్తల హింసాత్మక చర్యలు ఇంకా సాగినట్లయితే ప్రజలు ఆత్మరక్షణకు సమాయత్తులు కావాలని చెప్పానన్నారు. ఇందులో వివరింపు ఏమీ లేదని వాదించారు.

పరకట్నాల నిషేధానికి కేరళ కాంగ్రెసు, ప్ర. సో. పార్టీల అభ్యంతరం

తిరువనంతపురం, జూన్ 30

కేరళ శాసనసభ నేడుతిరిగి సమావేశమయింది. వరకట్నాలను ఇవ్వడాన్నీ పుచ్చుకోడాన్నీ నిషేధిస్తూ ప్రభుత్వం తెచ్చిన బిల్లుపై నేడు ప్రసంగాలు సాగాయి. పెళ్ళిసందర్భంలో రెండు వేల రూపాయలకన్నా ఎక్కువ విలువగల కానుకను దేనిని ఇవ్వరాదనికూడా ఈబిల్లు నిషేధిస్తూంది.

కాంగ్రెసు, ప్ర. సో. పార్టీలకు చెందిన క్రిస్టియన్ సభ్యులు క్రిస్టియన్లను ఈ బిల్లునుండి మినహాయించాలని వాదించారు.

అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకుడు పి. టి. చాకో మాట్లాడుతూ క్రిస్టియన్ల ఆచారవ్యవహారాలనుబట్టి చూస్తే ఈ బిల్లు ఆ మతానికి చెందిన స్త్రీలకు హాని కలిగిస్తుందన్నారు.

క్రిస్టియన్ స్త్రీలు సామాజికంగా, ఆర్థికంగా బాగుపడాలంటే వరకట్నాలు ఉండితీరవలసిందే అన్నారు జోసఫ్ చాళిక్కాట్ (ప్ర. సో.)

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూన్న క్రిస్టియన్లపై రాజకీయంగా కక్ష సాధించాలన్న ఉద్దేశంతోనే ఈ బిల్లు తెచ్చారన్నారు. యమ్. ఏ. అంతోనీ (కాం.)

ముస్లింలీగ్ నాయకుడు మహమ్మద్ కోయా మాట్లాడుతూ బిల్లు బాగానే ఉన్నది కాని, క్రిస్టియన్లకు ఇష్టంలేకపోతే వారిని మినహాయించాలన్నారు.

న్యాయశాఖ మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ చర్చకు జవాబు చెబుతూ హిందూ ముస్లింలకూ, క్రిస్టియన్లకూ ఈ విషయంలో లేదా ఉందని తాను అనుకోవడం లేదన్నారు. వరకట్నం నేటి సామాజిక జీవితంలో ఒక వ్రణం లాంటిదనీ, దానిని రూపుమాపేందుకు యీ బిల్లు అవసరమనీ అన్నారు.

బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని ఆయన చేసిన ప్రతిపాదనను సభవారు ఆమోదించారు.

బీరుట్ సమీపంలో సంఘర్షణలు

బీరుట్, జూన్ 30

లెబనాన్ రాజధాని బీరుట్‌కి దక్షిణాన పదిమైళ్ళ దూరంలో ఉన్న రెండు గ్రామాలలో తిరుగుబాటుదారులకూ ప్రభుత్వ సేనలకూ తీవ్రసంఘర్షణలు జరిగాయి. డ్రూజ్ తెగ అధిపతి కమాల్ జంబ్లాట్ యీ రంగంలో తిరుగుబాటుదార్లకు నాయకత్వం వహిస్తున్నారు.

జెనీవా సమాలోచనల్లో పాల్గొనేందుకు రష్యా నిర్ణయం

జెనీవా, జూన్ 30

అణ్వస్త్రపరీక్షల విషయమై జెనీవాలో రేపటి నుండి ప్రారంభం కానున్న అగ్రరాజ్య సాంకేతిక సమాలోచనల్లో తాము పాల్గొంటున్నామని సోవియట్ ప్రతినిధి వర్గ నాయకుడు ప్రొఫెసర్ వి. కె. ఫ్యోడొరోవ్ నేడు తెలిపారు. ఈ సమాలోచనలు రేపు మధ్యాహ్నం ప్రారంభమవుతాయనికూడా వారన్నారు.

ఈ సమాలోచనల విషయమై జెనీవాకు వచ్చిన విలేకరులతో సంప్రతించిన మీదటే ఆయన ఈ విషయాలు తెలిపారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపివేయడం గురించి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, సోవియట్ దేశాల సాంకేతిక నిపుణుల సమాలోచనలు జరపాలని ఇటీవల అగ్రరాజ్యాలకు అంగీకారం కుదిరిన విషయం పాఠకులకు విదితమే. ఈ సమాలోచనల్లో పోలెండు, చెకోస్లోవేకియా, రుమేనియా కెనడా ప్రతినిధులుకూడా పాల్గొంటున్నారు.

బ్రిటన్ తరఫున ప్రముఖ శాస్త్రజ్ఞులు సర్ జాన్ కాక్రాఫ్ట్, సర్ విలియం పెన్నీలు పాల్గొంటారు.

ప్రతినిధివర్గాలన్నీ నిన్ననే జెనీవా చేరుకున్నాయి.

పశ్చిమ దేశాల ప్రతినిధివర్గాలన్నిటికీ కలిపి అమెరికా ప్రతినిధి డాక్టర్ జేమ్స్ ఫిస్క్ నాయకత్వం వహిస్తున్నారు. పశ్చిమదేశాల ప్రతినిధులు నేడు ప్రత్యేకంగా సమావేశమయి, 75 నిమిషాలసేపు మంతనాలు జరుపుకున్నారు. ఈ సమావేశానంతరం ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, రేపు సోవియట్ ప్రతినిధివర్గంతో సమాలోచనలు ప్రారంభించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని డాక్టర్ ఫిస్క్ అన్నారు.

ఐరాస తరఫున భారతీయ ప్రతినిధి

ఈ సాంకేతిక నిపుణుల సమాలోచనలకు ఐరాస తరఫున తోడ్పడేందుకు శ్రీ టి. జి. నరసింహన్ న్యూయార్క్ నుండి వచ్చారు. ఈయన నిరస్త్రీకరణ సమస్య విషయంలో ఐరాస కార్యదర్శి హామర్‌షోల్డ్‌కు ప్రత్యేక సహాయికోద్యోగి.

హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ శిక్షణ కేంద్రానికి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు.

యుగోస్లావియాకు అప్పు

(1 వ పేజీ తరువాయి)

విరూ ప్రభుత్వాలకు ఆర్థిక ఒడంబడికలు జరిగాయి.

ఈ ఒడంబడికలలో కొన్ని మార్పులు చేయడం కోసం సంప్రదింపులు జరుపుకోవాలని కూడిస్తూ మొన్న జూన్ 28వ తేదీన సోవియట్ ప్రభుత్వం యుగోస్లావియా ప్రభుత్వానికొక జాబు పంపింది.

అంతకుముందు మే 27 వ తేదీన సోవియట్ ఒక లేఖ పంపింది. సోవియట్‌లో పెద్దయెత్తున రసాయనిక పరిశ్రమాభివృద్ధిని తలపెట్టామనీ, ఇదొక పంచవర్ష ప్రణాళిక అనీ, తమ కారణంచేత యుగోస్లావియాకు ఇస్తామన్న అప్పులను తమ అయిదేళ్ళపాటు వాయిదా వేయవలసిన పరిస్థితి ఏర్పడిందనీ ఆ లేఖలో సోవియట్ విన్నవించింది.

అయితే, అప్పుగా గాకుండా వస్తుమార్పిడి పద్ధతిపై యుగోస్లావియాకు అవసరమైన సామగ్రిని సప్లయి చేయవలసినదనీ, యుగోస్లావియాలోని నిర్మాణ కార్యక్రమాలను కొనసాగించేందుకూ తమ లేఖలో సోవియట్ తనసంసిద్ధతను తెలిపింది.

యుగోస్లావియా ప్రభుత్వం జూన్ మూడవ తేదీన, దీనికి జవాబుగానూ ఈసూచనను నిరాకరించింది. అప్పును వాయిదా వేయడానికి సోవియట్ చూపిన కారణాన్ని కూడా నిరాకరించింది. సోవియట్ ఇలా చేయడం ఉభయదేశాల సంబంధాలను చెడగొట్టగలదనికూడా యుగోస్లావియా ప్రభుత్వం హెచ్చరించింది.

దీనికి జవాబుగానే సోవియట్ ప్రభుత్వం జూన్ 28 వ తేదీ లేఖ పంపింది.

సోవియట్ సూచనను గురించి కనీసం చర్చించడానికి కూడా నిరాకరించి యుగోస్లావియా ప్రభుత్వం ఒక నిశ్చిత వైఖరిని అవలంబించడం చాల ఆశ్చర్యంగా ఉందని సోవియట్ ప్రభుత్వం విమర్శించింది.

రెండుపక్షాలమధ్య జరిగిన ఒక ఒప్పందంలోని కొన్ని అంశాలకు ఉభయులు సంప్రతించుకొని మార్పు కోవడం సంప్రదాయానికి విరుద్ధం కాదన్నది. ఆ అర్థిక ఒడంబడికల్లోని ఇతర అంశాలకూడా యుగోస్లావియాకు ఎంతో అనుకూలమైనవే. వాటిలో దేనిని మార్చాలని సోవియట్ సూచించకపోతున్న విషయాన్ని సోవియట్ ప్రభుత్వం స్పష్టపరచింది.

వాస్తవపరిస్థితి ఇలా ఉండగా, 1956 అర్థిక ఒడంబడికలను సోవియట్ పూర్తిగా రద్దుచేసినట్లేనని యుగోస్లావియా అర్థంచేసుకోవడం పూర్తిగా నిరాధారమనీ, సోవియట్ పక్షాన అనుమానాలను తెచ్చిపెట్టడమే ఈ ఆరోపణల ఉద్దేశమనీ సోవియట్ ఖండించింది.

మాస్కో పాలిస్తాక్ కాంతికిరణ పునరావాసం ఒక తేదీలోగా పూర్తి చేయాలని ప్రభుత్వంలోచిస్తున్నదని కేంద్రమంత్రి మెహర్‌చంద్ ఖన్నా ప్రకటించారు.

రాజకీయ నాయకుల ఉపన్యాసాలపైనిషేధం

సి. ఐ. డి.ల ద్వారా తెప్పించుకొనే పద్ధతికి కేరళ ప్రభుత్వం స్వస్తి

తిరువనంతపురం జూన్ 30

రాజకీయ నాయకుల ప్రసంగాలను సి. ఐ. డి. పోలీసుల రిపోర్టుల ద్వారా తెప్పించుకొనే విధానాన్ని తమ ప్రభుత్వం ఆమోదించలేదని నేడు కేరళ శాసనసభలో న్యాయశాఖా మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ నేడు తెలియజేశారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేయండని, పోలీసులను, మిలిటరీని ప్రోత్సహిస్తూ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పాటంపల్లి గోవిందమీనన్ చేసిన ప్రసంగం ప్రభుత్వ దృష్టికివచ్చిందా అని ఒక సభ్యుడు నేడు శాసనసభలో ప్రశ్నించారు.

దానికి శ్రీ కృష్ణయ్యర్ సమాధానం చెపుతూ ఇలా అన్నారు:

రాజకీయ నాయకుల ఉపన్యాసాలను సి. ఐ. డి. రిపోర్టులద్వారా తెప్పించుకొనేవిధానాన్ని ప్రభుత్వం అంగీకరించదు. అలాగే శ్రీ పాటంపల్లి అవిధంగా మాట్లాడినట్లు నేను పత్రికల్లో చూశాను. కాని ఆతడు వాత తానలా చెప్పలేదని శ్రీ పాటంపల్లి తెలిపారు. అందుచలన ఆ వార్తకు ప్రభుత్వంఆట్టే ప్రాధాన్యతనివ్వదలచలేదు.

మాట్లాడుతూ అన్నారు.

కేంద్రప్రభుత్వ ఆహార విధానాన్నికూడా శ్రీ సింగ్ విమర్శించారు. సభలంలో ఆహారధాన్యాలనుకరువుప్రాంతాలకు సరఫరాచేయడంలేదనిఅన్నారు. ఉత్తరప్రదేశ్‌లో పంటలు ఆయేటి కాలేదు పడిపోతున్నాయనీ ప్రపంచ మంతటికి ఇక్కడ ఉత్పత్తి ఎక్కువగా ఉందని అన్నారు. ఆహార పదార్థాల ధరలు పెరిగిపోయినా వాటిని తగ్గించేందుకు ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకోకపోవడం లేదన్నారు.

నాగీ పురితీత హంగరీ ఆంతరంగిక వ్యవహారం

— పి. సి. జోషి వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 29

ఇమ్రీ నాగీ పురితీత కేవలం హంగరీ ఆంతరంగిక వ్యవహారమని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. సి. జోషి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

తన సంపాదకత్వాన వెలువడుతున్న కమ్యూనిస్టు పార్టీ పత్రిక "న్యూఏజ్"లో నాగీ పురితీత సమస్యను గురించి శ్రీ పి. సి. జోషి ప్రస్తావించి యిలా వ్రాశారు:

నాగీ పురితీత వార్తవిని తాను చాల బాధపడినట్లు ప్రధాని నెహ్రూ తెలియజేశారు. మరి ఫ్రాన్సులో ప్రజాస్వామ్యాన్ని మంటగలిపి డిగాల్ రాజ్యాధికారాన్ని వశపరచుకొన్న విషయమై అభిప్రాయ భేదముగా, అది ఫ్రాన్సు ఆంతరంగిక సమస్యఅని ఆయన తప్పించుకొన్నారు. అలాంటప్పుడు నాగీ పురితీత హంగరీదేశ ఆంతరంగిక సమస్య ఎలాకాకుండా పోతుందో అర్థంకాకుండావుంది.

ఇతరదేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్పించుకోరాదనే విషయాన్ని మనం ఎల్లప్పుడూ గట్టిగా చెపుతూనే వస్తున్నాం. హంగరీలో నాగీ, అతని సహచరులు చేసిన ఘోరకృత్యాలతో పోల్చిచూస్తే, కాశ్మీరులో షేక్ అబ్దుల్లా అతని అనుచరులు చేశారని చెప్పబడుతున్న నేరాలు అత్యల్పమని చెప్పవచ్చు.

అబ్దుల్లా సమస్యను గురించి సామ్రాజ్యవాదులు, వారి పత్రికలు ప్రశ్నించినప్పుడు మనం నిరసించుతాం. అలా నిరసించడం సహేతుకం కూడా. అలాంటప్పుడు సామ్రాజ్యవాదులు నాగీ వ్యవహారాన్ని గురించి శివమెత్తినట్లు చిందులు తొక్కుతూంటే దానిని గురించి వేరుగా భావించడం భావ్యమా?

పంజాబులో కౌలుదార్ల బేదఖళ్లు

ప్ర. సో. పార్టీ నాయకుని విమర్శ

జలంధర్, జూన్ 29

పంజాబులో బేదఖళ్ళు ఇంకా కొనసాగడం అశ్చర్యకరమనీ కౌలుదార్లను తొలగించడం కేంద్రప్రణాళికసంఘం విధానానికి విరుద్ధమనీ ఉత్తరప్రదేశ్ ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ త్రిలోకీసింగ్ ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో

రష్యా లేఖకు అమెరికా జవాబు

జెనీవా సమావేశం విషయమై

మాస్కో, జూన్ 29

అణ్వస్త్ర పరీక్షలను గురించిన సాంకేతిక సమాలోచనల విషయమై సోవియట్ ప్రభుత్వం ఇటీవలపంపిన లేఖకు అమెరికా ప్రభుత్వం నేడు జవాబు పంపింది. మాస్కోలోని అమెరికారాయబారి లెవ్లిన్ ఛాంప్లిన్ ఈ లేఖను నేడు సోవియట్ విదేశాంగ శాఖకు అందజేశారు. ఈ జవాబులోని అంశాలు వెల్లడికాలేదు. అయితే అణ్వస్త్రపరీక్షలు ఆపివేస్తానని తాను ముందుగా మాట ఇవ్వడం మళ్ళీలేదనే అమెరికా మళ్ళీసారి స్పష్టంచేసిందని అనుకొంటున్నారు.

ఇటీవల సోవియట్ సరిహద్దును అతిక్రమించి వచ్చిన విమానంలోని వైమానికులను విడుదల చేయాలని కూడా అమెరికా రాయబారి కోరారు. ఆ విమానం పొరపాటున వచ్చిందని వాదించారు. ఆ వైమానికులను సోవియట్ అధికారులు అరెస్టుచేసి ఉంచారు.

చైనా - అమెరికా సంప్రతింపులు

అమెరికా వైఖరిపై చైనా ప్రకటన

పెకింగ్, జూన్ 30

చైనా, అమెరికా దేశాల మధ్య తిరిగి మామూలు సంబంధాలు నెలకొల్పే విషయమై జెనీవాలో పాల్గొన్న సంప్రతింపుల విషయంలో అమెరికా కోణాన్ని ఖండిస్తూ చైనా ప్రభుత్వం నేడు ప్రకటన చేసింది.

ఏదో ఒక సాకు చెప్పి, సంప్రతింపులను అమెరికారాయబారి నిష్ప్రయోజనం చేస్తూ వచ్చారనీ, తైవాన ప్రతినిధివర్గాల స్థాయిని కూడా తారుమారు చేశారనీ చైనా తెలిపారు.

అమెరికారాయబారి తమ ప్రతినిధిగా తిరిగి ఒక రాయబారిని నియమించకపోతే, ఈ సంప్రతింపులు ఇంతటితో భగ్నం చేయడానికే అమెరికా నిర్ణయించుకున్నట్లుగా తాము భావిస్తామని చైనా ప్రభుత్వం తన ప్రకటనలో హెచ్చరించింది.

ప్రకటన

దివి తాలూకా కోనూరు గ్రామ కాపు రస్తుడు కోగంటి కోటయ్యగారి కుమార్తె శేషయ్య కొత్తికాలమునుండి అబ్బుచేసిన మతి స్తిమితము లేకుండా వున్నాయి. వారు లోకులకు యివ్వవలసిన బాకీదు యేమున్నీ లేవు. కాబట్టి వారి యేకైక పుత్రుడైన నావల్లకూడా వ్రాయించుకొనవ వారివల్ల యెట్టివారకలు వ్రాయించుకొన్నను చెల్లనేరవు. మా ఆస్తిని దైంతు చేయవు.

కోగంటి వెంకటేశ్వర్లు,
30-6-58.

ఆమెకు కుటుంబానికి, అతిథులకు ముఖ్యమైనవేమిటో తెలుసు...?

అల్పాహారం సంగతి వస్తే, అప్పుడు చేయుండట్లుగా అతకలతో అత్యుత్తమమైన ప్యాకింగులో తయారు చేయబడిన సాతేవారి బిస్కట్లతో ఆమె ఎల్లప్పుడూ సిద్ధంగానే వుంటుంది. ఈ బిస్కట్లు ప్రత్యేకంగా ఎటమిన్లు గలిగివున్న ప్రత్యేకమైన పదార్థాలతో సమతుల్యమైన పోషకాలుగల ఆరోగ్యం అభివృద్ధి పరచుటకై తయారు చేయబడినవి. టీ తాగేటప్పుడు గాని, మరికాసేపటికి వచ్చుకాలప్పుడు గాని అందరూ సాతేవారి బిస్కట్లనే కోరుకున్నారంటే అశ్చర్యమేమీ లేదు.

సాతే బిస్కట్లు

FBMI PROTECTION OF BISCUIT MANUFACTURERS IN INDIA

HEROS' No 78 TEL

సాతే బిస్కట్ అండ్ చాకొలెట్ కం. లిమిటెడ్ పూనా-2.

సంపాదకవర్గం: కొలాచల శ్రీనివాసరావు (అధ్యక్షులు); కాళ్రాపల్లి నాగేశ్వరరావు, పేలూరి బలరామమూర్తి - ఎడిటర్, క్రింద్రర్, & పబ్లిషర్: విశాలాంధ్ర పత్రిక సమితి తరఫున కాళ్రాపల్లి నాగేశ్వరరావు, స్వతంత్ర అచ్చు ప్రింటర్స్, విజయవాడ - 2.